అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 93962 18955



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 161 | 04-09-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00




## తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో

# సంచలన పరిణామం

### మంత్రివర్గం నుంచి కొండా సురేఖ ఔట్

### తక్షణమే తొలగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం

### నామినేటెడ్ పదవుల్లో ప్రభుత్వం మార్పులు, నియామకాలు

### జి. చిన్నారెడ్డి నియామకాన్ని తక్షణమే రద్దు

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. మంత్రి వర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్ అయ్యారు. ఈ మేరకు ఆమెను తక్షణమే తొలగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ బర్తరఫ్‌కు సంబంధించిన అధికారిక సిఫార్సును ఇప్పటికే రాష్ట్ర గవర్నర్‌కు పంపినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. దీనితో పాటు పలు కీలక నామినేటెడ్ పదవుల్లో ప్రభుత్వం మార్పులు, నియామకాలు చేపట్టింది.

2లో



### కమర్షియల్ పైలట్‌గా

## అభినందన్ వర్ధమాన్..

భారత వాయుసేనలో మాజీ గ్రూప్ కెప్టెన్, వీర చక్ర పురస్కార గ్రహీత అభినందన్ వర్ధమాన్ కొత్త కొలువును ఎంచుకున్నారు. గోవాకు చెందిన ప్రాంతీయ విమానయాన సంస్థ ఖీఘ్91లో కమర్షియల్ పైలట్‌గా ఆయన చేరారు. ఆగస్టులోనే ఆయన ఈ ఉద్యోగంలో చేరినట్లు జాతీయ మీడియా వెల్లడించింది. ఈ నేపథ్యంలో 22 ఏళ్లుగా వాయుసేనలో వివిధ హోదాల్లో పని చేసిన అభినందన్ వర్ధమాన్.. ముందస్తుగానే ఉద్యోగానికి పదవి విరమణ చేశారు. అయితే కొత్త ఉద్యోగంలో చేరికపై ఇప్పటి వరకు ఆయన ఎలాంటి ప్రకటన చేయలేదు. 2019లో ఫిబ్రవరిలో పుల్వామా వద్ద జరిగిన ఉగ్రదాడిలో 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు మరణించారు.

2



### తమిళనాడు మాజీ సీఎం

## స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు

### ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం

## రేవంత్ పగబట్టారు: హరీశ్ రావు



జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి, మంతూరు గ్రామ శివారులో ఆగిపోయిన కాళేశ్వరం కాలువ పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అక్కడే సెల్ఫీ దిగి సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి పనులు చేయడం చేతకాదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోగానే మూడేళ్ల నుంచి కాళేశ్వరం కాలువ పనులు నిలిచిపోయాయని అన్నారు.

### కొండా సురేఖ విషయంలో

## హైకమాండ్ నిర్ణయమే ఫైనల్



తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అంశంలో పార్టీ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఆమె విషయంలో పార్టీ హైకమాండ్ వద్ద పూర్తి సమాచారం ఉందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.

2



### ప్లానింగ్ కమిషన్

## వైస్ చైర్మన్ చిన్నారెడ్డిపై వేటు..

తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఎపిసోడ్‌కు తెర పడింది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ సిఫారసు లేఖను తెలంగాణ గవర్నర్‌కు పంపిన సీఎంవో..

## డబ్బుల లొల్లి కొండా సురేఖ రాజీనామా వరకు వచ్చింది: రాజాసింగ్

హైదరాబాద్:



కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో.. పడిపోతుందో తెలియట్లేదని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తెలిపారు. కొండా సురేఖను సస్పెండ్ చేయాలని అగ్రనేతలు ఢిల్లీలో కూర్చున్నారని అన్నారు. రాజాసింగ్ కొండా సురేఖ విషయంపై రాజాసింగ్ స్పందించారు. ప్రభుత్వం అనిశ్చితి పరిస్థితుల్లో ఉన్నందున అవినీతి చేస్తున్నారని, డబ్బుల లొల్లి కొండా సురేఖ రాజీనామా వరకు వచ్చిందని రాజా సింగ్ ఆరోపణలు చేశారు. కొండా సురేఖను బర్తరఫ్ చేస్తామని అధిష్టానం చెప్పిందటని రాజా సింగ్ పేర్కొన్నారు.

### మంత్రి కొండా సురేఖను

## బర్తరఫ్ చేయడం దారుణం



2

తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బర్తరఫ్ అంశంపై బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖను బర్తరఫ్ చేయడం అన్యాయమని అన్నారు. పార్టీ అంతర్గత విషయమైనా ఓ బీసీ మహిళా మంత్రిని పదవి నుంచి తొలగించడం దారుణమన్నారు. నారాయణపేట జిల్లా కోస్గిలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నేతృత్వంలో 'బీఆర్ఎస్ రైతు గర్జన' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడారని అన్నారు.



2

### పాక్‌లో హిందూ టెంపుల్

## కూల్చివేతపై.. భారత్ ఆందోళన

# కమర్షియల్ పైలట్‌గా అభినందన్ వర్ధమాన్..

**న్యూఢిల్లీ,**

భారత వాయుసేనలో మాజీ గ్రూప్ కెప్టెన్, వీర చక్ర పురస్కార గ్రహీత అభినందన్ వర్ధమాన్ కొత్త కొలువును ఎంచుకున్నారు. గోవాకు చెందిన ప్రాంతీయ విమానయాన సంస్థ ఖీ91లో కమర్షియల్ పైలట్‌గా ఆయన చేరారు. ఆగస్టులోనే ఆయన ఈ ఉద్యోగంలో చేరినట్లు జాతీయ మీడియా వెల్లడించింది. ఈ నేపథ్యంలో 22 ఏళ్లుగా వాయుసేనలో వివిధ హోదాల్లో పని చేసిన అభినందన్ వర్ధమాన్.. ముందస్తుగానే ఉద్యోగానికి పదవి విరమణ చేశారు. అయితే కొత్త ఉద్యోగంలో చేరికపై ఇప్పటి వరకు ఆయన ఎలాంటి ప్రకటన చేయలేదు. 2019లో ఫిబ్రవరిలో పుల్వామా వద్ద జరిగిన ఉగ్రదాడిలో 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు మరణించారు. అందుకు ప్రతీకారంగా భారత్.. పాకిస్థాన్‌లోని బాలాకోట్‌లో జైషే మహమ్మద్ ఉగ్రవాద శిబిరాలపై మెరు పుదాడులు చేసింది. ఈ నేపథ్యంలో పాక్ వైమానిక దళానికి ఎఫ్-16 యుద్ధ విమానం భారత్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించింది. దీనిని తన మిగ్ విమానంతో వింగ్ కమాండర్ అభినందన్ ఆకాశంలోనే ధ్వంసం చేశారు. అదే సమయంలో ఆయన ప్రయాణిస్తున్న ఆ విమానం దెబ్బతింది. ఈ నేపథ్యంలో పారాచూట్ సాయంతో కిందకి దూకారు. దాంతో ఆయన పాక్ ఆక్రమిత కశ్మీర్ భూభాగంలో దిగారు. దీంతో అభినందన్‌ను పాక్ సైన్యం చుట్టుముట్టింది. మూడు రోజుల పాటు ఆయనను పాక్ సైన్యం బందీగా ఉంచింది. అభినందన్ వర్ధమాన్‌ను వెం టనే తమకు అప్పగించాలంటూ పాక్‌పై భారత్ తీవ్ర ఒత్తిడి చేసింది. దీంతో ఆయనను భారత్‌కు పాక్ అప్పగించింది. ఈ నేపథ్యంలో అభినందన్ వర్ధమాన్ పేరు దేశవ్యాప్తంగా మారుమ్రోగింది. దేశంలో మూడో అత్యున్నత యుద్ధ పురస్కారం వీరచక్రతో ఆయనను భారత్ ప్రభుత్వం గౌరవించింది.

# తమిళనాడు మాజీ సీఎం స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు

**ఇంటర్నెట్ డెస్క్:**

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌కు కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల ఎన్నికల్లో కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన ఓట్ల కౌంటింగ్‌పై పలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టేసింది. పిటిషన్ విచారణకు అర్హమైనది కాదని చీఫ్ జస్టిస్ ఎస్‌ఏ ధర్మాధికారి, జస్టిస్ జీ అరుల్ మురుగన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎన్నికల్లో స్టాలిన్‌కు 74,202 ఓట్లు పోలయ్యాయి. ప్రత్యర్థి టీవీకే పార్టీకి చెందిన వీఎస్ బాబు 82,997 ఓట్లతో విజయం సాధించారు. ఫలితాలపై సందేహాలు వ్యక్తం చేసిన డీఎంకే అధినేత మే7 ఈవీఎంల బర్న్ మెమరీ, మైక్రోకంట్రోలర్ పరిశీలను దరఖాస్తు చేసుకున్నారు. జులై 29న జరిగిన పరిశీలన సందర్భంగా కొన్ని ఈవీఎంలు పనిచేయకపోవడాన్ని స్టాలిన్ గుర్తించారని ఆయన తరపు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ పేర్కొన్నారు. నిజానిజాలు తెలుసుకునేందుకు నియోజకవర్గంలోని 100 శాతం వీవీప్యాట్‌లను మళ్లీ పరిశీలించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ తరపున సీనియర్ అడ్వకేట్స్ న్యాయవాదులు జీ రాజగోపాల్, దామా శేషాద్రినాయుడు హాజరయ్యారు. వారు తమ వాదనలు వినిపిస్తూ ఎన్నికల కౌంటింగ్‌పై అభ్యంతరాలను ఈసీఐకి పిటిషన్ ద్వారానే పరిష్కరించాలని చెప్పారు. ప్రజాప్రతినిధుల చట్టం ప్రకారం ఈ పిటిషన్‌ను కొనసాగించే అవకాశం లేదని అన్నారు. ఈ కేసులో ఇటీవలే వాదనలు ముగిశాయి. తాజాగా మద్రాస్ హైకోర్టు మాజీ సీఎం స్టాలిన్ పిటిషన్‌ను కొట్టేసింది.

# భారత్‌లో ఏఐ వ్యవస్థ చూస్తే సంతోషం కలుగుతోంది: ఎన్విడియా సీఈఓ

**ఇంటర్నెట్ డెస్క్:**

ఏఐ రంగంలో ముందువరుసలో నిలిచేందుకు భారత్ త్వరపడాలని, వేగం పెంచాలని మైక్రోప్రాసెసర్‌ల తయారీ సంస్థ ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ సూచించారు. బలమైన ఐటీ రంగం ఉన్న భారత్‌కు స్థానికంగా ఏఐ ఆర్థికవ్యవస్థ రూపొందించుకునే అవకాశం ఉందని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ రంగంలో తమకంటూ స్థానాన్ని పదిల పరుచుకునేందుకు దేశాలు త్వరపడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఏఐ ఒక కొత్త సాంకేతిక వేదికగా రూపుదిద్దుకుంటోందని చెప్పారు. ఐటీ రంగంలో భారత్ ఇప్పటికే ముందు వరుసలో ఉందని అన్నారు. అయితే, ఏఐ ఓ కొత్త సాంకేతిక వేదిక అని చెప్పారు. ఏఐ రంగాన్ని అందింపుచుకుంటున్న భారతీయ సంస్థలను చూస్తుంటే సంతోషంగా ఉందని కూడా అన్నారు. అయితే, ఏఐ రంగంలో ముందువరుసలో ఉండాలంటే మాత్రం స్పీడు పెంచకతప్పదని స్పష్టం చేశారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్ మెడల్ ఆఫ్ ఆనర్‌ను ఇటీవల జెన్సన్ హువాంగ్ స్వీకరించారు. జీపీయూ రంగం అభివృద్ధిలో పాత్రకు గాను ఆయనను ఈ అవార్డు వరించింది. ఈ సందర్భంగా అవార్డు ప్రదాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి ఏఐ జమానాలోనూ ఇంజినీరింగ్‌యే ఉన్నతమైన కోర్సు అని వ్యాఖ్యానించారు. ఏఐ రాకతో టెక్ని కల్ వర్క్ తీరుతెన్నులు మారిపోతున్నప్పటికీ తన దృష్టిలో ఇంజినీరింగ్ ఇప్పటికీ ముఖ్యమేనని చెప్పారు.

# ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారు: హరీశ్ రావు

మెదక్,

జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి, మంతూరు గ్రామ శివారులో ఆగిపోయిన కాళేశ్వరం కాలువ పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అక్కడే సెల్ఫీ దిగి సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి పనులు చేయడం చేతకాదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోగానే మూడేళ్ల నుంచి కాళేశ్వరం కాలువ పనులు నిలిచిపోయాయని అన్నారు. మల్లన్నసాగర్ నుంచి 17 కిలో మీటర్ల టన్నెల్ పనులు దీ=ూ హయాంలోనే 85 శాతం పూర్తి అయ్యాయని హరీశ్ చెప్పారు. కాళేశ్వరం 18, 19 ప్యాకేజీలతో సింగూరు ప్రాజెక్టు నింపుకోవడానికి ఆనాడు కేసీఆర్ ఆలోచన చేసి ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. ఈ నీటిని నిజాం సాగర్‌కు కూడా తీసుకెళ్లేలా ప్లాన్ చేశారని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం కాలువను గజం కూడా తవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌లను కట్టలేదని విమర్శించారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి అన్నారు. 5 లక్షల ఎకరాలకు నీరు అందించే సంగమేశ్వర బసవేశ్వర పనులను నిలిపివేశారని అన్నారు. హల్దీ ప్రాజెక్టు, ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపు పనులను ఆపేశారని తెలిపారు. దుబ్బాకలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను 80 శాతం దీ=ూ హయాంలో చేయగా కేవలం 20 శాతం పనులు కూడా ఇంకా పూర్తికాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ డెడ్ స్టోరేజీలకు చేరాయని అన్నారు. 50 కోట్ల రూపాయల నిధులు ఇస్తే 50 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వొచ్చని.. కానీ ఒక్క రూపాయి ఇవ్వడానికి కూడా ఈ ప్రభుత్వానికి మనసు రావట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగిపోయిన కాళేశ్వరం పనుల దగ్గర నుంచి సెల్ఫీ తీసి సీఎం రేవంత్ రెడ్డికి పంపించానని.. వెయ్యి రోజుల పాలనలో ఏమేం పనులు ఆగిపోయాయో అవన్నీ సీఎంకి పంపిస్తామని హరీశ్ తెలిపారు. తక్షణమే కాళేశ్వరం కాలువల పనులకు నిధులు విడుదల చేయాలని.. రేవంత్ రెడ్డి కళ్లు తెరిచి సంగమేశ్వర బసవేశ్వర, ఘనపురం ఆనకట్ట ఎత్తు పనులు ప్రారంభించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలన పరిణామం

## మంత్రివర్గం నుంచి కొండా సురేఖ ఔట్

## తక్షణమే తొలగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం

## నామినేటెడ్ పదవుల్లో ప్రభుత్వం మార్పులు, నియామకాలు

## జి. చిన్నారెడ్డి నియామకాన్ని తక్షణమే రద్దు

**హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. మంత్రి వర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్ అయ్యారు. ఈ మేరకు ఆమెను తక్షణమే తొలగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ బర్తరఫ్‌కు సంబంధించిన అధికారిక సిఫార్సును ఇప్పటికే రాష్ట్ర గవర్నర్‌కు పంపినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. దీనితో పాటు పలు కీలక నామినేటెడ్ పదవుల్లో ప్రభుత్వం మార్పులు, నియామకాలు చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ జి. చిన్నారెడ్డి నియామకాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్లు సీఎం రేవంత్ నిర్ణయించారు. చిన్నారెడ్డి స్థానంలో గద్వాల్ విజయలక్ష్మిని ప్రణాళికా సంఘం నూతన ఉపాధ్యక్షురాలిగా నియమించారు. మరోవైపు, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నెరేళ్ల శారదను నియమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. అలాగే, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్‌గా మాజీ రాజ్యసభ సభ్యురాలు జి. సుధారాణిని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ బర్తరఫ్‌కు ముందు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీ పెద్దలతో చర్చలు జరిపారు. కొండా సురేఖ వ్యవహార శైలిపై పార్టీలో తీవ్ర స్థాయిలో అసంతృప్తి ఉన్నట్లు తెలుస్తోంది. ఆమె పదే పదే పార్టీ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధిష్టానానికి స్పష్టం చేసినట్లు సమాచారం. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించేది లేదనే కఠినమైన సంకేతాలు శ్రేణులకు ఇవ్వాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానానికి తేల్చి చెప్పారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఢిల్లీలో పార్టీ పెద్దలతో రెండు రోజుల పాటు సుదీర్ఘ చర్చలు జరిపిన అనంతరం రేవంత్ హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. మొత్తం మీద అధిష్టానం కఠిన చర్యలతో చోటుచేసుకున్న ఈ ఆకస్మిక పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డిపై వేటు..

## పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు..

**హైదరాబాద్:**

తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఎపిసోడ్‌కు తెరపడింది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ సిఫారసు లేఖను తెలంగాణ గవర్నర్‌కు పంపిన సీఎంవో.. అదే సమయంలో చిన్నారెడ్డిని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చిన్నారెడ్డి స్థానంలో ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రేవంత్ సర్కార్ నిర్ణయంతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో, తెలంగాణ రాజకీయాల్లో పెద్దఎత్తున చర్చ మొదలైంది. ఈ నిర్ణయంతో పార్టీ క్రమశిక్షణ లైన్ దాటితే ఎవరినీ ఉపేక్షించేది లేదని అగ్రనాయకత్వం స్పష్టం చేసినట్లయింది.

**చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలేంటి..?**

కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆగస్టు 16వ తేదీన వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సొంత పార్టీకే చెందిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. మేఘారెడ్డి డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వనపర్తి ఎమ్మెల్యే టికెట్ తనకు ఇవ్వాలని రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చెప్పారని చిన్నారెడ్డి అన్నారు. ఆయన వద్ద డబ్బు లేకపోతే మీరే ఖర్చు పెట్టుకోవాలని ఆదేశించారని పేర్కొన్నారు. అయితే, పార్టీలోని ఎన్నికల కమిటీ డబ్బులకు ఆశపడి తనకు టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను అవినీతి పార్టీగా మేఘారెడ్డి మార్చారని మండిపడ్డారు. తన పనులకూ ఆయన అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. తన ఓపిక నశిస్తే మరో జీవన్‌రెడ్డిలా మారి తిరగబడతానని చిన్నారెడ్డి హెచ్చరించారు.

**మేఘారెడ్డి రియాక్షన్..**

తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి వ్యాఖ్యలపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నానంటూ చిన్నారెడ్డి చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సర్వే నిర్వహించిందని, గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులకే టికెట్లు ఇచ్చిందన్నారు. తాను టికెట్ కోసం నగదు ఇచ్చానని ఆరోపించిన చిన్నారెడ్డి.. ఎవరికి ఇచ్చానో వారి పేర్లను కూడా బయటపెట్టాలని మేఘారెడ్డి సవాల్ చేశారు. 2014, 2018 ఎన్నికల వేళ ఇకపై తాను పోటీ చేయబోనని చిన్నారెడ్డి చెప్పారని, పార్టీ అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని ఆయన చెప్పారన్నారు. చిన్నారెడ్డి అనవసర వ్యాఖ్యలు చేస్తూ పార్టీతో పాటు తన ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని మేఘారెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయడం దారుణం: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్..

**నారాయణపేట జిల్లా:**

తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బర్తరఫ్ అంశంపై బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖను బర్తరఫ్ చేయడం అన్యాయమని అన్నారు. పార్టీ అంతర్గత విషయమైనా ఓ బీసీ మహిళా మంత్రిని పదవి నుంచి తొలగించడం దారుణమన్నారు. నారాయణపేట జిల్లా కోస్గిలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నేతృత్వంలో 'బీఆర్ఎస్ రైతు గర్జన' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడారని అన్నారు. కానీ ఓ బీసీ మహిళపై మాత్రమే చర్యలు తీసుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీసీ మహిళ కాబట్టే మంత్రి పదవి నుంచి సురేఖను తొలగించారని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు.

# కొండా సురేఖ విషయంలో హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**హైదరాబాద్,**

తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అంశంలో పార్టీ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఆమె విషయంలో పార్టీ హైకమాండ్ వద్ద పూర్తి సమాచారం ఉందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణలో ఎవరికీ చోటు ఉంటుందనేది పార్టీ హైకమాండ్ చూసుకుంటుందని తెలిపారు. హైకమాండ్ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని పార్టీ నేతలతోపాటు శ్రేణులకు ఆయన సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పోరాటం చేసిన కార్యకర్తలకు న్యాయం జరగాలని ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానానికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కొండా సురేఖ జన్మదినం సందర్భంగా వరంగల్ జిల్లాలోని గీసుకొండలో ఆమె జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఆమె కుమార్తె సుస్మిత పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అవి వైరల్ అయ్యాయి. కొండ సురేఖ కుమార్తె వ్యాఖ్యలపై పార్టీలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో కొండా సురేఖకు పార్టీ నోటీసులు జారీ చేసింది. పార్టీ క్రమశిక్షణ కమిటీ కూడా స్పందించింది. దీంతో క్రమశిక్షణ కమిటీకి కొండా సురేఖ లేఖల ద్వారా వివరణ ఇచ్చారు. అయితే కొండా సురేఖపై పార్టీ అధిష్ఠానం ఆగ్రహంతో ఉందని.. తీవ్ర నిర్ణయం తీసుకు ఒటుందనే చర్చ నడుస్తోంది. మరో వైపు సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్య వస్థీకరిస్తారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ కేబినెట్‌లోకి కొత్త వారిని తీసుకుంటారనే చర్చ కూడా నడుస్తుంది. దీంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై విధంగా స్పందించారు.

# పాక్‌లో హిందూ టెంపుల్ కూల్చివేతపై.. భారత్ ఆందోళన

**న్యూఢిల్లీ:**

పాకిస్తాన్‌లో శతాబ్దాల నాటి హిందూ ఆలయం ధ్వంసం కావడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. మైనారిటీల ప్రార్థనా స్థలాలను రక్షించడంలో పాకిస్తాన్ ప్రభుత్వం విఫలమైందని విదేశాంగ శాఖ మండిపడింది. ఘటనపై పూర్తిస్థాయి, పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. లాహోర్‌కు సుమారు 130 కిలోమీటర్ల దూరంలోని నరోవల్ జిల్లా సిరాజ్ గ్రామంలో ఉన్న చారిత్రక ఆలయం ఆగస్టు 21న ధ్వంసమైంది. మదర్సా నిర్మాణం కోసం ఆలయాన్ని కావాలనే కూల్చివేశారని స్థానికులు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. అయితే భారీ వర్షాల కారణంగానే పాత కట్టడం కూలిపోయిందని పాక్ అధికారులు చెబుతున్నారు. ఈ వివాదంపై విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. మైనారిటీల ప్రార్థనా స్థలంపై జరిగిన ఘటనను ఖండించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే చారిత్రక కట్టడం నేలమట్టమైందన్న ఆరోపణలపై విచారణ జరపాలని కోరారు. మరోవైపు, ఆలయ కూల్చివేత వెనుక మత ఛాందసవాదుల హస్తం ఉందని పాక్‌లోని మైనారిటీ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

# హోర్ముజ్ పేరును ట్రంప్ స్ట్రెయిట్ గా మార్చారా!..వైట్ హౌజ్ మ్యాప్, ట్రంప్ వ్యాఖ్యలు.

. ఇరాన్ ,అ మెరికా మధ్య ఉద్రికత్తలు కొనసాగుతున్న సమయంలో హోర్ముజ్ జలసంధిపై ట్రంప్ ప్రకటన, వైట్ హౌజ్ మ్యాప్ లపై ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చ మొదలైంది. "చమురు రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి ఇప్పుడు మా అధీనంలో ఉంది.. ఇక హోర్ముజ్ జలసంధిని ట్రంప్ జలసంధిగా మార్చడమే ఆలస్యం" అని సంచలన వ్యాఖ్యలు చేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఆయన వ్యాఖ్యలు నిజమన్నట్లుగానే వైట్ హౌజ్ కూడా మ్యాప్ ను కూడా సిద్ధం చేసి షేర్ చేసింది. గతంలో ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేసినప్పటికీ ఇంత పెద్దచర్చకు రాలేదు. ట్రంప్ మాటలు, వైట్ హౌజ్ చర్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ మారాయి. బుధవారం (సెప్టెంబర్ 2) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం ట్రూత్ సోషల్ లో ఓ పోస్ట్ ను షేర్ చేస్తూ.."ఇప్పుడు హోర్ముజ్ జలసంది అమెరికా నియంత్రణలో ఉంది కాబట్టి దాని పేరును ట్రంప్ స్ట్రయిట్ గా మార్చాలా.. అమెరికా మాదిరిగానే హాట్ గా ఉంటుంది" అని రాశారు




# గ్రామాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం...

**అక్షర కలం ఖమ్మం/కూసుమంచి:**

గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, కూసుమంచి మండలం కేశవాపురం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత రెండున్నర ఏళ్లలో కేశవాపురం గ్రామానికి రూ. 4 కోట్ల నిధులు మంజూరు చేసి, అభివృద్ధి పనులు చేశామన్నారు. ఇందులో రూ. 40 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, రూ. 3.30 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు ఎలక్ట్రికల్ లైన్లు, అంగన్‌వాడీ కేంద్రం, మంచినీటి సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేశామన్నారు.

పేద మహిళలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నామన్నారు. నిరుపేదల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. మూడో విడత, నాల్గో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. రైతును రాజు చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత రెండున్నర



ఏళ్లలో రైతు రుణమాఫీ, రైతు భరోసాతో కలిపి మొత్తం రూ. 1,76,000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. నిరుద్యోగ యువతకు భరోసానిస్తూ ఇప్పటివరకు 72,000 ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. మరో 11,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు సిద్ధంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ పథకం కింద రూ. 67,000 కోట్లు విడుదల చేశామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అక్కడక్కడా ఉన్న యూరియా కొరత సమస్యను ఒకటి రెండు రోజుల్లో పూర్తిగా పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసివో గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, డీపీవో వినోద్ కుమార్, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కూసుమంచి మండల తహశీల్దార్ సైదులు, కేశవాపురం గ్రామ సర్పంచ్ బానోతు మమత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఘనంగా నిర్వహించాలి

**రంగారెడ్డి :అక్షర కలం**

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుతంగా, సురక్షితంగా ఉత్సవాలు నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు.

గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గణేష్ చవితి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ డా. కె. కిరణ్మయితో కలిసి డీసీపీలు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమై, 24న నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పాటు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. గణేష్ శోభాయాత్ర మార్గాల్లో గుంతలు, దెబ్బతిన్న రహదారులకు ప్యాచ్‌వర్క్ చేపట్టాలని, నిమజ్జన ప్రదేశాల్లో క్రేన్లు, బారికేడింగ్, వేదికలు, మొబైల్ టాయిలెట్లు, తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్డీఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు సమన్వయంతో ప్రతి ఉత్సవ కేంద్రాన్ని ముందుగానే పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సరఫరా, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ వైర్లు, కనెక్షన్లు తదితర అంశాలను విద్యుత్ శాఖ నిపుణుల





సహకారంతో తనిఖీ చేయాలని సూచించారు. ఉత్సవ మండపాలు, విగ్రహాల ఏర్పాటు ప్రదేశాలను సురక్షితంగా ఎంపిక చేసి, అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందాలని, మండపాల నిర్మాణం పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉత్సవాల సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మండపాల వద్ద పరిశుభ్రత, ఫాగింగ్, పారిశుధ్య చర్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయాలని సూచించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో వాహనాల్లో యాంత్రిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు తనిఖీలు చేపట్టాలని, నిమజ్జన మార్గాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు, వంగిన చెట్లు తదితర ప్రమాదకర అంశాలను తొలగించాలని తెలిపారు. చెరువుల వద్ద అవసరమైన సంఖ్యలో క్రేన్లు, బారికేడింగ్, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, వైద్య, ఆర్అండ్‌బీ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు, కంట్రోల్ రూమ్, వేగవంతమైన స్పందన వ్యవస్థను ఏర్పాటు చేసి, ఎక్కడైనా సమస్య తలెత్తిన వెంటనే స్పందించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి ప్రమాదాలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, నిమజ్జన ప్రదేశాల్లో తగినన్ని క్రేన్లు, నిరంతర విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి స్టేట్ ఎగ్జిక్యూటివ్ రవీందర్ రెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఛైర్మన్ కె.నిరంజన్, సెక్రెటరీ సాయికిరణ్ చారి, వైస్ ప్రెసిడెంట్ టి.ఆనంద్ గౌడ్, ఆర్డీఓలు శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, ఆర్అండ్‌బీ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలిని టిఆర్ఎస్ నేతల డిమాండ్

**కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో బీరుచుకుపడ్డ నాయకులు**

మేడ్చల్, సెప్టెంబర్ 3 (అక్షరకలం): రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పూడూరు--కిష్టాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు.



బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చామకూర మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన ఈ కార్యక్రమం ఆకిటి నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం రైతు సేవా సహకార కార్యాలయం ఎదుట కూర్చొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. "ఎద్దు ఏడ్చిన వ్యవసాయం.. రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పటికీ బాగుపడదు" అని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. పండించిన పంటలను సకాలంలో కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. యూరియా కోసం స్మార్ట్‌ఫోన్ అప్లికేషన్ ద్వారా నమోదు చేసుకోవాల్సి రావడంతో గ్రామీణ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి రైతుకు స్మార్ట్‌ఫోన్ వినియోగంపై అవగాహన ఉంటుందా అని ప్రశ్నించారు. రైతు బీమా, రైతు రుణమాఫీ వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నడికొప్పు నాగరాజు, తుడుం గణేష్, బాబు యాదవ్, గొంగోల్ల చంద్రశేఖర్‌రెడ్డి, శంభు ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జీవో నంబర్ 22 ఏపై ఈటల ఫైర్

**ఈ నెల 5న ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా**

**బాధిత రైతులు తరలిరావాలని పిలుపు**

మేడ్చల్, సెప్టెంబర్ 3 (అక్షరకలం): రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూములకు సంబంధించిన జీవో 22పై బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. గురువారం శామీర్‌పేట్‌లోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి హిట్లర్‌లా వ్యవహరిస్తున్నారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ప్రపంచం హిట్లర్ చరిత్రను గుర్తుపెట్టుకున్నట్లే తెలంగాణ ప్రజలు కూడా రేవంత్‌రెడ్డి పాలనను గుర్తుపెట్టుకుంటారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 22 ఏ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జీవో 22 ఏ ను ఎందుకు తీసుకొచ్చారో అర్థం కావడం లేదని ఈటల ప్రశ్నించారు. తమ భూములు ఈ నిబంధనల పరిధిలో ఉన్న విషయం ప్రజలకు పూర్తిగా తెలిస్తే ప్రభుత్వ కార్యాలయాలను చుట్టుముట్టే పరిస్థితి వస్తుందని అన్నారు. రేవంత్‌రెడ్డి పాలన తుగ్లక్ పాలనను తలపిస్తోందని విమర్శించారు. జీవో 22 ఏ ను పూర్తిగా ఎత్తివేయాల్సిన అవసరం లేదని, అయితే పేదలు ఇళ్లు నిర్మించుకున్న భూములు, రైతుల సాగు భూములకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద సమస్య ప్రభుత్వానికి చిన్న సమస్యగా కనిపిస్తుందా? అని ప్రశ్నించారు. జీవో 22 ఏ కు వ్యతిరేకంగా ఈ నెల 5వ తేదీన ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ఈటల రాజేందర్ ప్రకటించారు. పట్టణాలు, పల్లెల్లో జీవో నంబర్ 22 పరిధిలో భూములు కలిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు.



## దయాల్‌బాగ్, ఆగ్రాలో సెప్టెంబర్ 4, 2026 జన్మాష్టమి రోజున పరమ పురుష్ పూరన్ ధనీ హుజూర్ స్వామీజీ మహారాజ్ గారి పవిత్ర భండారా

**దయాల్‌బాగ్, ఆగ్రా - హైదరాబాద్ :అక్షరకలం**

రాధాస్వామి మత ప్రవర్తకులు, మొదటి సంత్ సత్‌గురువు అయిన పరమ పురుష్ పూరన్ ధనీ హుజూర్ స్వామీజీ మహారాజ్ గారి జయంతి సందర్భంగా పవిత్ర భండారా ఉత్సవం శుక్రవారం, సెప్టెంబర్ 4, 2026 జన్మాష్టమి రోజున దయాల్‌బాగ్, ఆగ్రాలో భక్తి, శ్రద్ధాభావాలతో జరుపబడుతుంది. హుజూర్ స్వామీజీ మహారాజ్ 1818 ఆగస్టు 24-25 మధ్య పవిత్ర జన్మాష్టమి రాత్రి ఆగ్రాలోని పన్నీ గలీలో సేఠ్ శివ్ దయాల్ సింగ్ జీ గా అవతరించారు. ఆయన జీవుల ఉద్ధరణకు నిజ్ ఘర్ ప్రాప్తికి ప్రత్యక్ష మార్గమైన సూరత్-శబ్ద-యోగాన్ని ప్రకాశింపజేసి, 1861 ఫిబ్రవరి 15 వసంత పంచమి రోజున సర్వసాధారణ సత్సంగీయులకు రాధాస్వామి సత్సంగ ద్వారాలను తెరిచారు. భండారా వారం సెప్టెంబర్ 2 నుండి 6, 2026 వరకు జరుపబడుతుంది. ఈ పవిత్ర ఉత్సవం సెప్టెంబర్ 4న భారతదేశం మరియు విదేశాల్లోని వివిధ శాఖలలో కూడా భక్తితో జరుపబడుతుంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తూర్పు రాష్ట్రాలు మరియు యూరప్ నుండి అనుమతించబడిన శాఖల సత్సంగీ సోదర సోదరీమణులు మరియు రిజిస్టర్డ్ జిజ్ఞాసు పాల్గొనేవారు దయాల్‌బాగ్‌కు విచ్చేయనున్నారు. పవిత్ర గురు పరంపరలో, అత్యంత పూజ్య హుజూర్ ప్రొఫెసర్ ప్రేమ్ సరన్ సత్సంగీ సాహబ్ గారు దయాల్‌బాగ్ యొక్క ఎనిమిదవ మరియు ప్రస్తుత వక్త్ సంత్ సత్‌గురువుగా విరాజమానులై ఉన్నారు. సెప్టెంబర్ 4 కార్యక్రమం: ఉదయం పవిత్ర ఆరతి మరియు రెండవ సెషన్‌లో పొలాలలో పవిత్ర భండారా నిర్వహించబడుతుంది. స్వామీజీ మహారాజ్ బోధించిన ఆధ్యాత్మికత, సేవ, సాదా జీవనం, విద్య, వ్యవసాయం మరియు సహకార సమాజ జీవనం యొక్క విశిష్ట సమ్మేళనాన్ని దయాల్‌బాగ్ ప్రస్తుతం చేస్తోంది.

## సరూర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి



**రంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 3: అక్షర కలం :**

రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి సరూర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, రోగుల హాజరు, ఓపీ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, ల్యాబొరేటరీ సేవలు, ప్రసూతి మరియు శిశు ఆరోగ్య సేవలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందేలా సిబ్బంది సమయపాలన పాటిస్తూ, అందుబాటులో ఉన్న అన్ని సేవలను ప్రజలకు తెలియజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, మందుల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి సూచించారు.

## లెవెల్ క్రాసింగ్‌లు, ప్రతిపాదిత ఆర్ ఓ బి ల పరిశీలన



**రంగారెడ్డి :అక్షరకలం**

రైల్వే శాఖ ప్రతిపాదించిన లెవెల్ క్రాసింగ్‌లు 12, 13తో పాటు ప్రతిపాదిత రైల్వే ఓవర్ బ్రిడ్జిల ఆర్ఓబి లను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. పరిశీలనలో గుర్తించిన అంశాల ఆధారంగా సమగ్ర నివేదికలను సిద్ధం చేసి, తదుపరి చర్యల కోసం రైల్వే శాఖకు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## బహదూర్‌గూడ, సరూర్‌నగర్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి క్షేత్రస్థాయి తనిఖీలు

**రంగారెడ్డి :అక్షరకలం**



రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి బహదూర్‌గూడ, సరూర్‌నగర్ ప్రాంతాల్లో పలు ప్రభుత్వ సంస్థలను సందర్శించి, అక్కడ కొనసాగుతున్న సేవలు, విద్యా కార్యక్రమాలు మరియు వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీఎస్ బహదూర్‌గూడ, అంగన్‌వాడీ కేంద్రం మరియు ప్రీ-ప్రైమరీ పాఠశాల, బహదూర్‌గూడ, యూపీహెచ్ సి సరూర్‌నగర్, జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ( డి డి ఆర్ సి ), సరూర్‌నగర్లను సందర్శించారు.

జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రంలో విద్యార్థులు, వైద్యులు మరియు సిబ్బందితో మాట్లాడి, విద్యార్థులకు అందుతున్న శిక్షణ, నిర్వహిస్తున్న తరగతులు మరియు అందుబాటులో ఉన్న పునరావాస సేవలను సమీక్షించారు. విద్యార్థుల అవసరాలు, కేంద్రం పనితీరు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, దివ్యాంగులకు నాణ్యమైన సేవలు సమర్థవంతంగా అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## 41 ఏళ్ల సేవలకు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు

మేడ్చల్, సెప్టెంబర్ 3 (అక్షరకలం): 41 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో సేవలందించి ఇటీవల పదవీ విరమణ చేసిన వృత్తి విద్యా ఉపాధ్యాయుడు రామ్‌మోహన్‌రావు సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్ ఆయన సేవలను అభినందిస్తూ ప్రశంసాపత్రాన్ని విడుదల చేశారు. గురువారం మేడ్చల్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంత పద్మనాభం చేతుల మీదుగా రామ్‌మోహన్‌రావుకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకరయ్యతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు రామ్‌మోహన్‌రావును అభినందించారు. 41 ఏళ్ల పాటు విద్యారంగానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఉగ్రవాదంపై పాక్‌కు మరోమారు హెచ్చరిక !

సింధుజలాలపై గొంతు చించుకున్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఉగ్రవాదంపై ఒక్కమాటా మాట్లాడ లేదు. రాజకీయాలకు నదీజలాలను వాడుకోవడాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ. సింధూజలాలు ఆపడం వల్ల పాక్‌లో రైతులు,ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఏకరువు పెట్టారు. ఆపరేషన్ సిందూర్ తరవాత భారత్ సిందూ జలాలను పాక్‌కు నిలిపివేయడంపై కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో ప్రస్తావించారు. అయితే తమదేశం ఉగ్రవాదనికి మద్దతు ఇవ్వదని ఒక్కమాటా చెప్పలేదు. అయితే ఇదే సందర్భంలో మోడీ పాక్‌పై ఎదురుదాడి చేశారు. ప్రధాని మోడీ ఉగ్రవాదంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే దేశాలు, ఉగ్రవాదులకు ఆశ్రయం, మద్దతు ఇచ్చే దేశాలకు అంతర్జాతీయ సమాజం గట్టి సందేశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదం ఎప్పటికీ వ్యూహాత్మక ఆస్తి కాదు అని మోడీ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సమక్షంలోనే చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఓ రకంగా షెహబాజ్‌కు ఇది ఓ హెచ్చరికల లాంటిది. ఎస్‌సీవో దేశాధినేతలను ఉద్దేశించి మోడీ మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని తమ విధానాలను అమలు చేసేందుకు సాధనంగా ఉపయోగించే దేశాలను ఉపేక్షించకూడదన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడం, వారికి మద్దతు ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడే దేశాలకు అంతర్జాతీయ సమాజం నుంచి గట్టి హెచ్చరిక వెళ్లాలని అన్నారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు లేదనే విషయాన్ని మనమంతా ఒకే గొంతుతో చెప్పాలి. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే దేశాలు, ఉగ్రవాదులకు ఆశ్రయం, మద్దతు ఇచ్చే దేశాలకు ఉగ్రవాదం వ్యూహాత్మక ఆస్తి కాదనే బలమైన సందేశం ఇవ్వాలని మోడీ పేర్కొన్నారు.

అంతర్జాతీయ వేదికపై మోడీ భారత్ గళాన్ని గట్టిగా వినిపించారు. ఇది ఓ రకంగా చెప్పాలంటే హెహబాజ్‌కు సూటిగా తగిలివుంటుంది. ఉగ్రవాదానికి సంబంధించిన మొత్తం వ్యవస్థను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడం, ఉగ్రవాదుల నియామకం, తీవ్రవాద భావజాలం వైపు మళ్లించడం, వారికి సురక్షిత స్థావరాలు కల్పించడం వంటి అన్ని అంశాలపై దేశాలు కలిసి పనిచేయాలని



సూచించారు. 2025లో జరిగిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో మోడీ తాజా వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్.. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని సైనిక చర్య చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉగ్రవాదంపై భారత్ వైఖరిని మోడీ మరోసారి స్పష్టం చేశారు. మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టుల్లో దేశాల మధ్య సహకారం అవసరమని మోడీ అన్నారు. అయితే ఇలాంటి ప్రాజెక్టులు ఇతర దేశాల సార్వభౌమ భూభాగాన్ని గౌరవించేలా ఉండాలని స్పష్టం చేశారు. బిష్కెక్‌లో జరిగిన ఈ సమావేశానికి మోడీ, షెహబాజ్ షరీఫ్‌తో పాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో, కజకిస్థాన్ అధ్యక్షుడు కాసిమ్-జోమార్ట్ టోకయేవ్, ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్, తజికిస్థాన్ అధ్యక్షుడు ఎమోమాలి రహ్మాన్ తదితరులు హాజరయ్యారు.పరస్పర విశ్వాసం, స్నేహం, పొరుగు దేశాలతో సత్సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు వివిధ రంగాల్లో పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యాలు. 2001లో చైనా, రష్యా, కజకిస్థాన్, కిర్గిజిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్ దేశాలతో ఈ సంస్థ ఏర్పడింది. 2017లో భారత్, పాకిస్థాన్ పూర్తిస్థాయి సభ్యదేశాలుగా చేరాయి. 2023లో ఇరాన్, 2024లో బెలారస్ సభ్యదేశాలుగా చేరాయి. ఈ సదస్సు ద్వారా భారత్ ఎప్పటికప్పుడు ఉగ్రవాదంపై హెచ్చరిస్తూనే ఉంది. ఉగ్రవాదం ప్రపంచాన్ని తుడిచిపెట్టే మహమ్మారి అని కూడా హెచ్చరించారు. పాక్ ఇలాంటి నీతలకు లొంగి వైఖరి మార్చుకుం టుందని అనుకోవడం పొరపాటు. అక్కడ ఉగ్రవాదులు ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నారు. అందువల్ల పాక్‌ను ఎన్నిసార్లు హెచ్చరించినా మార్పు రాదు.

## ఎనగండ్ల గ్రామంలో ఎస్సీలకు రిజర్వేషన్ ఏదీ....

- 80 ఏళ్ల స్వాతంత్ర్యంలోనూ దక్కని రాజకీయ ప్రాతినిధ్యం....

- ఎస్సీ సర్పంచ్, ఎంపీటీసీ రిజర్వేషన్ కల్పించాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు వినతి...

కొల్చారం, సెప్టెంబర్ 03(అక్షరకలం)



కొల్చారం మండలంలోని ఎనగండ్ల గ్రామంలో ఎస్సీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఎస్సీ వర్గాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ వ్యవస్థ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు గ్రామంలో ఎస్సీ సర్పంచ్ పదవికి, ఎంపీటీసీ స్థానానికి రిజర్వేషన్ కల్పించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా, రాజ్యాంగం అమలులోకి వచ్చి ఎన్నో సంవత్సరాలు గడిచినా ఎస్సీలకు స్థానిక సంస్థల్లో తగిన రాజకీయ ప్రాతినిధ్యం దక్కకపోవడంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీల పట్ల వివక్ష ఎందుకు చూపుతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు ఎంపీడీవో, ఆర్డీవో, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు, మెమోరాండాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు న్యాయం జరగలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం కలెక్టరేట్‌లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఏనగండ్ల గ్రామంలోని సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించి తమకు న్యాయం చేయాలని వారు కమిషన్ చైర్మన్‌ను కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రిజర్వేషన్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కృషి ఫలితం.. మెదక్ నర్సింగ్ కాలేజీకి రెండు ఆధునిక బస్సుల మంజూరు....

- ఆరోగ్య రంగంలో మెదక్‌ను ఎవరికీ తీసిపోకుండా అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే రోహిత్ రావు....

- సచివాలయంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో ప్రత్యేక సమావేశం.....

- మెదక్ నర్సింగ్ కాలేజీ అభివృద్ధికి మరిన్ని చర్యలు.. త్వరలో క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభానికి సన్నాహాలు....

మెదక్,సెప్టెంబర్ 03(అక్షర కలం)

మెదక్ నియోజకవర్గ ఆరోగ్య రంగం మరియు వైద్య విద్య అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక చొరవతో మెదక్ నర్సింగ్ కాలేజీకి రెండు ఆధునిక బస్సులు మంజూరయ్యాయి.నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడంతో పాటు కళాశాలలో విద్యా, ప్రాక్టికల్ శిక్షణకు అనుకూలమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ నిర్ణయం కీలకంగా మారనుంది.మెదక్ నియోజకవర్గాన్ని ఆరోగ్య రంగంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఈరోజు హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో పాటు రాష్ట్ర ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు.సమావేశంలో మెదక్ ప్రాంతంలోని ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా మెదక్ నర్సింగ్ కాలేజీ అభివృద్ధి, అవసరమైన మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, వైద్య సేవల బలోపేతం, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగినట్లు సమాచారం. మెదక్‌లో ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమన్వయం చేస్తూ అవసరమైన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వైద్య విద్యకు సంబంధించిన సంస్థలను కూడా బలోపేతం చేయాలనే దిశగా ఆయన కృషి కొనసాగుతోంది. మెదక్ నర్సింగ్ కాలేజీకి రెండు ఆధునిక బస్సుల మంజూరు ఈ ప్రయత్నాల్లో ఒక ముఖ్యమైన ఫలితంగా నిలిచింది. బస్సుల అందుబాటుతో విద్యార్థుల రవాణా సమస్యలు తగ్గడంతో పాటు కాలేజీకి సంబంధించిన విద్యా, ప్రాక్టికల్ కార్యకలాపాలకు మరింత సౌకర్యం కలగనుంది. అదేవిధంగా మెదక్ నర్సింగ్ కాలేజీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలను కొనసాగించనున్నట్లు సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందేలా మౌలిక వసతులను బలోపేతం చేయడం, అవసరమైన సౌకర్యాలను కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మరోవైపు మెదక్ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభంపై కూడా దృష్టి సారించారు. క్రిటికల్ కేర్ సెంటర్‌ను త్వరలో ప్రారంభించే దిశగా చర్యలుకొనసాగుతున్నాయని సమావేశంలో వెల్లడైంది. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే అత్యవసర మరియు తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుంది.మెదక్ నియోజకవర్గాన్ని ఆరోగ్య రంగంలో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ఏమాత్రం తీసిపోని విధంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వంతో, ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేస్తూ మరిన్ని అభివృద్ధి చర్యలను ముందుకు తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో పాటు రాష్ట్ర ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఏఎన్ఎం లను పర్మినెంట్ చేయాలి

-పనిభారం తగ్గించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

మెడికల్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్

అక్షర కలం, అందోలు ప్రతినిధి:

వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న ఏఎన్ఎంల సమస్యలు సమస్కరించాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిఎంహెచ్ ఆఫీస్ లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు పర్మినెంట్ చేయాలని ప్రధానంగా ఒత్తిడి, ఏక కాలంలో ఆఫ్ లైన్, ఆన్ లైన్ నమోదు చేయాలని చెప్పడం మూలంగా తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యానికి గురవుతున్నారని



ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి పని ఒత్తిడిని తగ్గించాలని భూపాల్ ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. రెగ్యులర్ ఏఎన్ఎంలకు సంబంధించి ఎల్ హెచ్ వి ట్రైనింగ్ పూర్తి కాలేదని 12,18 సంవత్సరాల స్పెషల్ ప్రమోషనల్ పోస్ట్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయడం లేదని ఫలితంగా ఏఎన్ఎంలు ఆర్థికంగా చాలా నష్టపోతురని అన్నారు. కావున గతంలో మాదిరిగా గత 3 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 1931 ఏపీ హెచ్ఎ ఫిమేల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అదేవిధంగా ఇప్పటివరకు ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేయాలని, రెగ్యులర్ అయి మిగిలి పోయిన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఏఎన్ఎం అందరికి వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించి, రిటైర్మెంట్స్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ప్రధానంగా ప్రతి పనికి ఆభా లింకింగ్ వలన అనేక సమస్యలు ఎదురవుతున్నాయని, ఈ ఆభా లింకింగ్ విధానాన్ని తీసివేయాలని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్ఎంల సమస్యల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి మెడికల్ యూనియన్ నాయకులు సంగీత, సంపూర్ణ, రాధిక, దీప, సునీత, శోభ, లక్ష్మి, ప్రియ, భాగ్యలక్ష్మి, సదానందం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో విధ్వంసమైన వ్యవసాయం

రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ విఫలం

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో 1000 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వం విఫల పాలన లో వ్యవసాయ విధ్వంసంపై బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ధరూర్ వైఎస్ఆర్ చౌరస్తా నుండి సబ్ స్టేషన్ వరకు ర్యాలీగా చేరుకొని,సబ్ స్టేషన్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. అనంతరం, రోడ్ పై బేటాయించి ధర్నా చేసి,రైతులకు 24 గంటల కరెంట్ సరఫరా చేయాలని,ఇ.జు.తో చరవాణి తో మాట్లాడి,మండల ూా.జు.కి వినతిపత్రం అందజేశారు....బిలిఈ సందర్భంగా మాట్లాడుతూ.రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్న ఆయన, యూరియా కొరత, రైతు సంక్షేమ పథకాల నిర్లక్ష్యం, సాగునీటి విషయంలో ప్రభుత్వ వైఫల్యం రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచాయని అన్నారు. రైతు



భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ వంటి హామీలు అమలు కాక రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన 6 గ్యారంటీలు 420 హామిలు ఏమైయ్యాయని,రైతులకు ఇచ్చిన హామీలు ఏమైయ్యాయని రేవంత్ రెడ్డి ప్రభుత్వాని ప్రశ్నించారు...?తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో వ్యవసాయం స్వర్ణయుగంగా వర్ధిల్లిందని కొనియాడారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో వ్య వసాయరంగం మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి సాధించిందని తెలిపారు.కేసీఆర్ దూరదృష్టి,వ్యూహరచన,పకా ప్రణాళిక,అందుకు తగ్గ కార్యాచరణతో వ్యవసాయ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారని చెప్పారు. తెలంగాణలో కేసీఆర్ అమలుపర్చిన అభివృద్ధి నమూనాను వివరించారు..ప్రపంచంలో మరెకడా లేనివిధంగా కేసీఆర్ 'రైతుబంధు' పథకానికి రూపకల్పన చేసి రైతన్నలకు పెట్టుబడి సాయమందించి ఆదర్శంగా నిలిచారని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చిన రుణమాఫీ, రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీలు అందడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు. రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ పాలకులు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు.

ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు రైతుల తరుపున బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు,జి.రాఘవేంద్ర రెడ్డి,పటేల్ జనార్ధన్ రెడ్డి,మోనేష్,ప్రతాప్,శ్రీనివాస్ గౌడ్,వెంకటేష్ నాయుడు,లక్ష్మకాంత్ రెడ్డి,బీచుపల్లి,ముని మౌర్య,ఆంజనేయులు,సి.కె.రంగన్న,చక్రీధర్ రెడ్డి,భరత్ సింహారెడ్డి, లక్ష్మారెడ్డి,నాగరాజు,శ్రీను, చంద్రశేఖర్, మణి వర్ధన్,రాముడు, మల్లికార్జున్, మహేందర్, నరేష్,నరసింహులు,సీనియర్ నాయకులు మరియు వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## ఆరు ఏళ్లుగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యకు పరిష్కారం

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డు వడ్డెవీధి ప్రజలు గత ఆరు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. వార్డులో విద్యుత్ స్తంభాలు లేకపోవడం, విద్యుత్ తీగల సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ కమ్మరి సునీత రాము విద్యుత్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీంతో గురువారం (03-09-2026) వడ్డెవీధిలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ లైన్‌ను లాగించి సమస్యను పరిష్కరించారు. దీంతో ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి సహకరించిన విద్యుత్ శాఖ ఎస్ఈ, డీఈ, ఏడీ, ఏఈ అధికారులకు, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ కమ్మరి సునీత రాముకు, లైన్ కాంట్రాక్టర్ ఆనంద్‌కు 36వ వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## హుజురాబాద్ మున్సిపల్ కౌన్సిల్‌లో 30 అంశాలకు ఆమోదం

హుజురాబాద్, సెప్టెంబర్ 3 (అక్షరకలం):

హుజురాబాద్ పురపాలక సంఘం సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ సుహాసినీ రొంటాల అధ్యక్షతన గురువారం నిర్వహించారు. సమావేశంలో ప్రవేశపెట్టిన 30 అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. వినాయక నిమజ్జనానికి రూ.9.75 లక్షలు, సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలకు రూ.27.50 లక్షలు కేటాయించారు. వర్షాకాల అత్యవసర పనులకు రూ.5 లక్షలు, 146 మంది పారిశుద్ధ్య సిబ్బందికి బీమాకు రూ.1.46 లక్షలు, వీధిదీపాల ఏర్పాటుకు రూ.10 లక్షలు మంజూరు చేశారు. గుంతల మరమ్మతులు, కల్వర్టుల నిర్మాణం, డెడ్‌బాడీ ఫ్రీజర్ తదితర పనులకు కూడా నిధులు కేటాయించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక




# ఇంగ్లండ్ పర్యటనలో పాకిస్థాన్ పేలవ ప్రదర్శన

ఇంగ్లండ్ పర్యటనలో పాకిస్థాన్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. మూడు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన పాకిస్థాన్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ ఘోర పరాజయాలను మూటగట్టుకుంది. ఇంగ్లండ్‌కు కనీస పోటీ ఇవ్వలేకపోయింది. తొలి టెస్ట్‌లో ఇన్నింగ్స్ 103 పరుగుల తేడాతో చిత్తయిన పాకిస్థాన్.. తాజాగా లార్డ్స్ టెస్ట్‌లో 194 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.దాంతో మూడు టెస్ట్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 0-2తో కోల్పోయింది. ఈ పరాజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. పాకిస్థాన్‌తో పాటు ఇంగ్లండ్ కూడా డబ్ల్యూటీసీ ఫైనల్ చేరలేని పరిస్థితి నెలకొంది. ఈ పరాజయంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. మహమ్మద్ రిజ్వాన్‌తో పాటు ఇమామ్ ఉల్ హక్‌ను జట్టు నుంచి తప్పించి పాకిస్థాన్‌కు పంపించాలని నిర్ణయించిందని జియో న్యూస్ పేర్కొంది. ఈ వరుస పరాజయాల నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు హైలెవెల్ మీటింగ్ నిర్వహించిందని కూడా తెలిపింది. ఈ సమావేశంలో పీసీబీ ఛైర్మన్ మోహసిన్ నఖ్వీ, సీఓఓ సుమైర్ అహ్మద్, పీఎస్ఎల్ సీఈఓ సల్మాన్ నజీర్, సీనియర్ సెలెక్టర్ అకీబ్ జావెద్, పరిమిత ఓవర్ల హెడ్ కోచ్ మైక్ హెస్సెన్ హాజరయ్యారని పేర్కొంది. ఇమ్రాన్ ఖాన్ కుమారుల ఇంటర్వ్యూ కంటే పాకిస్థాన్ ఘోర పరాజయాలే తీవ్ర అసంతృప్తికి గురి చేశాయని పీసీబీ ఛైర్మెన్ అన్నట్లు బోర్డు వర్గాలు పేర్కొన్నాయి. 'రెండో టెస్టు సందర్భంగా స్కై స్పోర్ట్స్‌లో ఇమ్రాన్ ఖాన్ కుమారుల ఇంటర్వ్యూ ప్రసారం కావడం కూడా అధికార వర్గాలను కలవరపెట్టింది. కానీ అన్నింటికన్నా ఎక్కువగా.. మీడియాలో పాకిస్తాన్ జట్టును చిత్రీకరించిన తీరు, వారి ప్రదర్శనే ఆందోళన కలిగించాయి. ఇమామ్ తీవ్ర చిక్కుల్లో ఉన్నాడు. అతని స్థానంలో అబ్దుల్లా ఫజల్ జట్టులో చేరుతాడు.'అని ఓ పీసీబీ అధికారి తెలిపాడు. ఈ వరుస పరాజయాల నేపథ్యంలో పాకిస్థాన్ టెస్ట్ టీమ్ హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్‌ను తప్పించాలనే యోచనలో పీసబీ ఉన్నట్లు తెలుస్తోంది. సర్ఫరాజ్ అహ్మద్ స్థానంలో పరిమిత ఓవర్ల కోచ్ మైక్ హెస్సేన్‌కే టెస్ట్ టీమ్ బాధ్యతలు కూడా అప్పగించనున్నారని ప్రచారం జరుగుతోంది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే మూడో టెస్ట్‌కు ముందే ఈ నిర్ణయం వెలువడనుందని జియో న్యూస్ పేర్కొంది.

# వైభవ్ సూర్యవంశీ చేజారిన శతకం

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ (81 బంతుల్లో 7 ఫోర్లు, 7 సిక్స్‌లతో 92)తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. దులీప్ ట్రోఫీ 2026లో ఈస్ట్ జోన్‌కు వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న వైభవ్ సూర్యవంశీ.. సెంట్రల్ జోన్‌తో జరుగుతున్న సెమీఫైనల్లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు.బెంగళూరులోని బీసీసీఐ సీఓఈ మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీ.. వన్డే తరహా బ్యాటింగ్‌తో బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తన ఫియర్‌లెస్ బ్యాటింగ్‌తో మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్‌ను తలపించాడు. తనకే సాధ్యమైన భారీ సిక్సర్లతో బౌలర్లకు చుక్కలు చూపించాడు. 42 బంతుల్లోనే 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో అర్ధశతకం పూర్తి చేసుకున్న వైభవ్.. ఫాస్టెస్ట్ సెంచరీ దిశగా సాగాడు. కానీ హర్ష్‌దూబే బౌలింగ్‌లో భారీ షాట్ ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. బౌండరీ లైన్‌పై అర్షద్ ఖాన్ అద్భుతమైన క్యాచ్ అందుకోవడంతో వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర ఇన్నింగ్స్ ముగిసింది. 8 పరుగుల దూరంలో సెంచరీ చేజారడంతో వైభవ్ సూర్యవంశీ తీవ్ర అసహనానికి గురయ్యాడు. మైదానం వీడే క్రమంలో బ్యాట్‌ను బలంగా నేలకు కొట్టి అసహనం వ్యక్తం చేశాడు. దులీప్ ట్రోఫీ చరిత్రలోనే అత్యంత పిన్న వయసులో హాఫ్ సెంచరీ బాదిన ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ చరిత్రకెక్కాడు. 15 ఏళ్ల 175 రోజుల వయసులో వైభవ్ ఈ ఘనత సాధించి 57 ఏళ్ల రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. 1969లో లక్ష్మణ్ సింగ్ 16 ఏళ్ల 23 రోజుల వయసులో దులీప్ ట్రోఫీలో హాఫ్ సెంచరీ బాదగా.. ఆ రికార్డ్‌ను తాజాగా వైభవ్ సూర్యవంశీ అధిగమించాడు. అభిమన్యు ఈశ్వరన్‌తో కలిసి తొలి వికెట్‌కు వైభవ్ 161 పరుగులు జోడించాడు. కానీ అతను ఔటైన తర్వాత ఈస్ట్ జోన్ ఇన్నింగ్స్ పేకమేడలా కుప్పకూలింది. మరో 105 పరుగులు మాత్రమే జోడించి 57 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌటైంది. అభిమన్యు ఈశ్వరన్(69) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. సెంట్రల్ జోన్ బౌలర్లలో హర్ష్ దూబే(4/66) నాలుగు వికెట్లు తీయగా.. యశ్ ఠాకూర్, ఆర్యన్ పాండే మూడేసి వికెట్లు పడగొట్టారు. దాంతో ఈస్ట్ జోన్‌కు ఒక్క పరుగు కూడా ఆధిక్యం దక్కలేదు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సెంట్రల్ జోన్.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 20 ఓవర్లలో 3 వికెట్లకు 45 పరుగులు చేసింది. కునాల్ చండేలా(2), ఆర్యన్ జుయాల్(8), రజత్ పాటిదార్(5) విఫలమవ్వగా.. క్రీజులో అమన్ మోకడే(23 బ్యాటింగ్), ఆర్యన్ పాండే(4 బ్యాటింగ్)లు ఉన్నారు. ఈస్ట్ జోన్ బౌలర్లలో ముఖేష్ కుమార్ రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ ఒక వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సెంట్రల్ జోన్.. 80.1 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌటైంది. రింకూ సింగ్(88 బంతుల్లో 8 ఫోర్లతో 60) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. ఆర్య జుయల్(113 బంతుల్లో 6 ఫోర్లతో 46) హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. ఈస్ట్ జోన్ బౌలర్లలో ముఖేష్ కుమార్(3/56), అభిజిత్ సర్కార్(3/38) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, మహమ్మద్ కౌనైన్ రెండేసి వికెట్లు తీసారు.




# హార్దిక్, నితీష్ రెడ్డి రీఎంట్రీ!

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ గెలిచిన భారత్.. మళ్లీ వైట్ బాల్ ఫార్మాట్‌కు సిద్దమైంది. సొంతగడ్డపై సెప్టెంబర్ 13 నుంచి ప్రారంభమయ్యే మూడు టీ20ల సిరీస్‌లో ఆతిథ్య అఫ్గానిస్థాన్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఈ సిరీస్ ఆడే భారత జట్టును బీసీసీఐ ఇంకా ప్రకటించలేదు. అజిత్ అగార్కర్ సారథ్యంలో సెలెక్షన్ కమిటీ.. టీమ్ ఎంపికపై ఫోకస్ పెట్టింది. మరో రెండు రోజుల్లో జట్టును ప్రకటించే అవకాశం ఉంది. గాయాలతో జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి ఈ సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ఇద్దరూ బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీఓఈ)లో ఉన్న సంగతి తెలిసిందే. వాషింగ్టన్ సుందర్ సీవోఈలో ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సి ఉంది. ప్రస్తుతం అతను చెన్నైలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. మరోవైపు జస్‌ప్రీత్ బుమ్రా పూర్తిగా కోలుకున్నా.. అతని విషయంలో టీమ్‌మేనేజ్‌మెంట్ ఆచితూచి వ్యవహరిస్తోంది. భవిష్యత్తులో కీలక టెస్ట్ టెస్ట్ సిరీస్‌లు ఉన్న నేపథ్యంలో అఫ్గాన్‌తో టీ20 సిరీస్‌కు బుమ్రాను దూరంగా ఉంచే అవకాశాలు ఉన్నాయి. 'అఫ్గానిస్థాన్‌తో టీ20 సిరీస్ కోసం జట్టు ఎంపికపై సెలెక్షన్ కమిటీ ఫోకస్ పెట్టింది. గాయాల నుంచి కోలుకొని ఫిట్‌నెస్ సాధించే ఆటగాళ్లను పరిగణనలోకి తీసుకుంటారు. నితీష్ కుమార్ రెడ్డి, హార్దిక్ పాండ్యా చాలా రోజుల నుంచి సీఓఈలో రిహాబిలిటేషన్ తీసుకుంటున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA



# షూటింగ్ సెట్‌లోకి అడుగుపెట్టిన రష్మిక

షూటింగ్‌లో గాయపడిన నటి రష్మిక కోలుకున్నారు. తిరిగి సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఇంట్లో విశ్రాంతి తీసుకున్న రోజులను గుర్తుచేసుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు. 'తిరిగి షూట్‌కు వెళ్తున్నా. కానీ, ఈ క్షణాలను మాత్రం కచ్చితంగా మిస్ అవుతాను' అంటూ వరలక్ష్మి వ్రతం చేస్తోన్న ఫొటోలతో పాటు.. ఇంట్లో తాను ఆడుకున్న పజిల్ చిత్రాలను షేర్ చేశారు. ఎట్టకేలకు రష్మిక తిరిగి సెట్‌లోకి వెళ్లడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఆమెకు జాగ్రత్తలు చెబుతూ.. 'క్వీన్ ఈజ్ బ్యాక్' అంటూ నెట్టింట కామెంట్స్ చేస్తున్నారు. 'మైసా' చిత్రీకరణ సమయంలో రష్మిక గాయపడ్డారు. షూటింగ్‌లో భాగంగా ఓ పాటకు డ్యాన్స్ చేస్తుండగా తుంటి భాగంలో బలమైన గాయమైంది. ఆరు వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. దీంతో రష్మిక ఇంట్లో ఉండి తరచూ తన హెల్త్ అప్‌డేట్‌లతో పాటు, తాను చేస్తోన్న పనులను అభిమానులతో పంచుకుంటూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నారు.

# విడుదలకు రెడీ అవుతున్న సర్దార్-2

కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'సర్దార్ 2' ఒకటి. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా.. గతంలో ప్రేక్షకులను ఆకట్టుకున్న 'సర్దార్' చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతోంది. మొదటి భాగంలో ఏజెంట్‌గా కార్తీ చేసిన యాక్షన్, డిఫరెంట్ గెటప్‌లు ప్రేక్షకులను మెప్పించడంతో.. సీక్వెల్‌పై కూడా మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజాగా 'సర్దార్ 2'కు సంబంధించి మేకర్స్ కీలక అప్డేట్ ఇచ్చారు. సినిమా తెలుగు వెర్షన్‌కు సంబంధించిన ట్రైలర్, ఆడియోను విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దీంతో కార్తీ అభిమానుల్లో సందడి మొదలైంది. 'సర్దార్ 2'పై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి ఉంది. ఇప్పుడు తెలుగు ట్రైలర్ విడుదల కానుండటంతో సినిమాకు సంబంధించిన కథ, కార్తీ పాత్ర, యాక్షన్ సన్నివేశాలు, విలన్ క్యారెక్టర్‌పై మరింత క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.ముఖ్యంగా మొదటి భాగంలో కార్తీ ఏజెంట్ పాత్రకు మంచి స్పందన రావడంతో.. రెండో భాగంలో ఆ పాత్రను దర్శకుడు ఏ స్థాయిలో చూపించారనే విషయంపై అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై బజ్ మరింత పెరుగుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. 'సర్దార్'లో కార్తీ విభిన్న గెటప్‌లలో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా ఏజెంట్ పాత్ర సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పుడు అదే పాత్రను కొనసాగిస్తూ 'సర్దార్ 2'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. సీక్వెల్‌లో కథ మరింత విస్తృతంగా ఉండబోతుందని, యాక్షన్‌తో పాటు స్పై థ్రిల్లర్ అంశాలకు ప్రాధాన్యత ఉంటుందని తెలుస్తోంది. మొదటి భాగంతో పోలిస్తే రెండో భాగాన్ని మరింత భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు చిత్ర బృందం చెబుతోంది. ఈ సినిమాలో విలన్ పాత్రలో విలక్షణ నటుడు ఎస్‌జే సూర్య నటిస్తున్నారు. ఆయనకు ఉన్న ప్రత్యేకమైన నటన శైలికి తగ్గట్టుగా పవర్‌ఫుల్ క్యారెక్టర్‌ను డిజైన్ చేసినట్లు సమాచారం.కార్తీ, ఎస్‌జే సూర్య మధ్య జరిగే పోరాటం సినిమాకు కీలకంగా ఉండబోతుందని టాక్. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ట్రైలర్‌లో విలన్ పాత్రను ఎంతవరకు రివీల్ చేస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.'సర్దార్ 2'లో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. కార్తీతో ఆమె కాంబినేషన్ సినిమాకు మరో ఆకర్షణగా నిలవనుంది. యాక్షన్, థ్రిల్లర్ అంశాలతో పాటు సినిమాలో ఎమోషనల్, కమర్షియల్ ఎలిమెంట్స్ కూడా ఉండనున్నట్లు తెలుస్తోంది. 'సర్దార్ 2' చిత్రాన్ని 2026 సెప్టెంబర్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# శ్రీవిష్ణు కొత్త మూవీ ప్రారంభం

వైవిధ్యమైన కథలు, వినోదాత్మక చిత్రాలతో ప్రేక్షకులను అలరించే కథానాయకుడు శ్రీవిష్ణు. ఇప్పుడాయన మరో ఆసక్తికరమైన కథను ప్రేక్షకులకు అందించేందుకు సిద్ధమయ్యారు. సన్నీ సంజయ్ దర్శకత్వంలో శ్రీవిష్ణు నటిస్తున్న కొత్త సినిమా ప్రకటన వచ్చింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై హారిక సూర్యదేవర నిర్మిస్తున్న కొత్త మూవీ షూటింగ్ సోమవారం మొదలైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం గ్లింప్స్‌ను పంచుకుంది. 'ఇది మనందరి కథ. అందిలాగే నా కథ' అంటూ శ్రీ విష్ణు తన కథను చెబుతున్న విధానం అలరిస్తోంది. 'మరుగేలరా.. ఓ రాఘవ' అంటూ నేపథ్యంలో త్యాగరాజ కృతి వినిపించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# కాంగ్రెస్, రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యల ఉపసంహరణకు డిమాండ్

**-- బీబీనగర్‌లో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం**



**అక్షరకలం బీబీనగర్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టిన నాయకులు, అనంతరం పోచంపల్లి చౌరస్తా వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేటీఆర్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ?తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సరికాదని, కేటీఆర్ ఆత్మవిమర్శ చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు హితవు పలికారు. కేటీఆర్ ఈరోజు విలాసవంతమైన జీవితం గడుపుతున్నారంటే అది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తెలంగాణ వల్లేనని గుర్తుచేశారు. ?ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఫోటోల శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు టం టం రాఘవేందర్, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నెల్లుట్ల బసవయ్య, మాజీ జడ్పీటీసీ సంధిగాని బసవయ్య, పిఏసిఎస్ డైరెక్టర్లు ఉప్పలంచి శ్రీకాంత్, అంబెపు బాలరాజ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు బద్దం వాసుదేవ్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ జాతర -- హుజూర్‌నగర్‌లో పోలీసుల అవగాహన సదస్సు



**అక్షరకలం హుజూర్నగర్**

స్థానిక ముత్యాలమ్మ జాతర సందర్భంగా పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) చరమంద రాజు, సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) నరేష్ ఆధ్వర్యంలో ముందస్తు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకునేలా చూడటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. పాత నేరస్థులు, గంజాయి ముఠాలు, ఘర్షణలకు దిగే ఆకతాయిలను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ?ప్రజల అప్రమత్తత: పండుగ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జాతర ప్రశాంతంగా జరిగేందుకు భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ?చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ చరమంద రాజు స్పష్టం చేశారు.

# ఫ్లెక్సీల హోరుకు నల్గొండ కార్పొరేషన్ బ్రేక్

**--అనుమతి లేకపోతే ఫ్లెక్సీల ముద్రణ బంద్**

**ప్రింటింగ్ యజమానులకు నల్గొండ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ హెచ్చరిక**

**అక్షరకలం నల్లగొండ**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనుమతి లేకుండా ఫ్లెక్సీలను ముద్రించడం, ఏర్పాటు చేయడాన్ని సహించేది లేదని మున్సిపల్ కమిషనర్ బి. వంశీకృష్ణ స్పష్టం చేశారు. ?కమిషనర్ ఛాంబర్‌లో ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపుల యజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి పత్రాన్ని పరిశీలించిన అనంతరం మాత్రమే ఫ్లెక్సీలను ముద్రించాలని సూచించారు. రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, వ్యక్తులు లేదా ఇతర సంస్థల నుంచి ఆర్డర్లు వచ్చినప్పటికీ ఇదే నిబంధనను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి పొందిన హోర్డింగ్స్, మీడియన్‌లో అనుమతితో ఏర్పాటు చేసిన లాలీపాప్ బోర్డులకు మాత్రమే సంబంధిత ఫ్లెక్సీలను ముద్రించాలని, అనుమతి లేని ఫ్లెక్సీలను జంక్షన్లు, మీడియన్ పోల్స్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా కూడళ్ల వద్ద ఏర్పాటు చేస్తున్న రౌండ్ ఫ్లెక్సీల వల్ల వాహనదారులకు దృశ్యమానత తగ్గి ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతున్న నేపథ్యంలో రహదారి భద్రతకు విఘాతం కలిగించే ప్రకటనలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ?అనుమతి లేకుండా ఫ్లెక్సీ ఏర్పాటు చేసినా, లేదా అనుమతి లేని ఫ్లెక్సీని ముద్రించినా సంబంధిత వ్యక్తితో పాటు ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపు యజమానిపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. నగర ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నగర సౌందర్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ కృష్ణవేణి, నల్గొండ నగరంలోని ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ శాఖకు 40 బారికేడ్లు అందజేత

**--వెళ్ళంకి శంకర్‌రావు ఆర్థిక సహకారం**

**--ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్**

**అక్షరకలం దేవరకొండ**



రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారులు మరియు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని దేవరకొండ పోలీస్ శాఖకు వెళ్ళంకి ఫుడ్స్ అధినేత వెళ్ళంకి శంకర్‌రావు తన సొంత ఆర్థిక సహకారంతో 40 రోడ్డు భద్రతా బారికేడ్లను అందజేశారు. చింతపల్లి మండలం తీదేడు గేటు వద్ద ఉన్న వెళ్ళంకి ఫుడ్స్ వ్యవసాయ క్షేత్రంలో గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ బారికేడ్లను పరిశీలించి, దాత శంకర్‌రావును అభినందించారు. హైదరాబాద్--నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ఈ బారికేడ్లను ఏర్పాటు చేయడం ద్వారా వేగాన్ని నియంత్రించి ప్రమాదాలను అరికట్టవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు సహకారంగా భవిష్యత్తులో అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేస్తానని దాత వెళ్ళంకి శంకర్‌రావు తెలిపారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ, కొండమల్లేపల్లి మరియు దేవరకొండ సీఐలు, కొండమల్లేపల్లి ఎస్ఐ, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు జటావత్ హరి నాయక్, కొందూరు పవన్ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా

**ఆత్మకూరు (ఎం) అక్షరకలం**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట బిఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా బిఆరెస్ మండల అధ్యక్షులు రైతు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలతో గెలిచి గతంలో రైతులకు ఇచ్చే విద్యుత్ లో సమయం తగ్గించటమే కాకుండా ఇప్పుడు సరఫరా చేస్తున్న విద్యుత్ లో నాణ్యత లేకపోవటం నిజంగా సిగ్గుచేటు అని,త్రి ఫేస్ విద్యుత్ లో నాణ్యమైన విద్యుత్ సరఫరా కాకపోవటం వలన మోటార్ల పైన భారంపడి మోటర్లు కాలిపోతున్నాయి అని,ఒక పక్క ఎల్లినో ప్రభావం మరో పక్క ప్రభుత్వం నాణ్యత లేని విద్యుత్ వలన రైతులు చాలా ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదు, ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శనిలా వచ్చింది అని ఇప్పటికైనా మొద్దు నిద్రా లేచి ప్రభుత్వం విద్యుత్ విషయంలో చర్యలు తీసుకోవాలి అని లేని పక్షంలో నిరసన కార్యక్రమాలు తీవ్రం చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,లింగరాజుపల్లి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి, పట్టణ మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు యాస ఇంద్రారెడ్డి,మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్,మామిడి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకులు కోరే బిక్షపతి,లగ్గాని రమేష్, యువజన విద్యార్థి నాయకులు, రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# గాంధీజీ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**-- శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో అలరించిన విద్యార్థులు**

**-- పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందిస్తాయి**

**-- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**అక్షరకలం,చండూరు**



స్థానిక గాంధీజీ విద్యాసంస్థలలో గురువారం రోజున ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికలు, గొల్లభామల వేషధారణలో సందడి చేసి ఆకట్టుకున్నారు. చిన్నారుల వేషధారణ, ఉట్టికొట్టే కార్యక్రమం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రీకృష్ణాష్టమి విశిష్టతను ప్రతిబింబించేలా సాంస్కృత కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా చండూరు మున్సిపల్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంతోపాటు, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పండుగల ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను ప్రతి ఒక్కరు భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ జాని,పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో అరూర్ గ్రామానికి చెందిన కొప్పుల శంకర్ గౌడ్ ఇటీవలే మృతి చెందాడు. వారి కుటుంబాని పరమర్శించి రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి 5000 రూపాయలు, ఉప సర్పంచ్ గొడ్డటి సత్యం 5000 రూపాయలు, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేముల అనిల్, గుట్ట ధర్మకర్త దామర అంజయ్య, శివాజీ యూనియన్ అధ్యక్షులు బత్తిని కర్ణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బండారు మైపాల్ రెడ్డి,చిలకమర్రి ఉపేందర్, ఎలిమినేటి పెంటయ్య ,కొప్పుల దాసు,ఎర్ర శ్రీనివాస్,లోతుకుంట లక్ష్మణ్,నల్ల రాములు,బత్తిని కిష్టయ్య,అధ్యక్షులు ఎర్ర సాయి గౌడ్, ఉపాధ్యక్షులు పాక మహేష్, సోషల్ మీడియా బుర్ర శ్రీకర్ యాదవ్,తుదరులు పాల్గొన్నారు.

# పండగల వేళ మౌలిక వసతులు కల్పించాలి

**చిట్యాల, సెప్టెంబరు 3 (అక్షర కలం)**

కృష్ణాష్టమి, బోనాల పండుగల సందర్భంగా చిట్యాల పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు అన్ని మౌలిక వసతులు కల్పించాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు చిట్యాల మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. పండుగ రోజుల్లో పట్టణంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడడంతో పాటు విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా తదితర సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ



ప్రధాన కార్యదర్శి సుంచు శీను, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు మాస శ్రీనివాస్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్రవరం లింగస్వామి, బీజేపీ సీనియర్ నాయకులు చికిలం మెట్ల అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కూరేళ్ల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు జయరాపు రామకృష్ణ, సీనియర్ నాయకులు కంచర్ల శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీలో ముమ్మరంగా అభివృద్ధి పనులు

**-- 1వ వార్డులో డ్రైనేజీ పనులకు శ్రీకారం**

**అక్షరకలం,?చండూరు:**



పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా చండూరు పురపాలక వర్గం పనిచేస్తోంది. ఇందులో భాగంగా 1వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గారు, స్థానిక కౌన్సిలర్ శ్రీమతి తేలుకుంట్ల రాజకుమారి - చంద్రశేఖర్ లతో కలిసి గురువారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలోని ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీలు, సీసీ రోడ్లు, మంచినీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి ప్రాథమిక వసతులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తూ, చండూరును సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కటకం రమేశ్, బుశిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఖలీల్, మొగుదాల వెంకన్న, కల్లెట్ల చంద్రకళ మారయ్య, షరీఫ్, వార్డు అధ్యక్షుడు కోయిగుర శంకర్, బెల్లంకొండ వినయ్, వార్డు ఇన్చార్జి రాంగోపాల్ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంపటి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**తుంగతుర్తి సెప్టెంబర్ 3 (అక్షర కలం)**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలవెంపటిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులశీ అత్యంత భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించడం జరిగిందిభారతీయ సంస్కృతి, సంప్రదాయాలు,పండుగల విశిష్టతను చిన్నారులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో విశేష ఉత్సాహాన్ని నింపాయి ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించి, చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికలుపాత్రల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. నెమలి పింఛం, వేణువు, పీతాంబరం ధరించిన బాలకృష్ణుల వేషధారణలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల చిరునవ్వులు, వారి అందమైన వేషాలు పాఠశాల ప్రాంగణంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణాన్ని సృష్టించాయి శ్రీకృష్ణుని జీవిత విశేషాలు, బాలలీలలు,ధర్మ పరిరక్షణ కోసం శ్రీకృష్ణుడు చేసిన కృషి గురించి ప్రసంగించారు. ఉపాధ్యాయులు శ్రీకృష్ణాష్టమి పండుగ ప్రాముఖ్యతను వివరించి, శ్రీకృష్ణుని జీవితంలోని మంచి విలువలను ప్రతి విద్యార్థి ఆచరణలో పెట్టాలని సూచించారు. ప్రేమ, స్నేహం, నిజాయితీ, ధైర్యం, ధర్మం వంటి గొప్ప విలువలను శ్రీకృష్ణుని జీవితం మనకు బోధిస్తుందని తెలిపడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీకృష్ణ భక్తి గీతాలకు చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. రాధాకృష్ణుల వేషధారణలో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీవనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..., పాఠ్యపుస్తకాలతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కూడా విద్యలో ముఖ్యమైన భాగమని తెలిపారు. చిన్నప్పటి నుంచే భారతీయ సంస్కృతి పట్ల గౌరవం, సాంప్రదాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# రైతులకు నీళ్లివ్వకపోతే 'సాగర్' ఉద్యమమే -- కేటీఆర్ మాస్ వార్నింగ్

## ఈ నెల 14లోపు ఎడమ కాలువ షెడ్యూల్ ప్రకటించకుంటే కోదాడ నుంచి పాదయాత్ర

## --2003లో కేసీఆర్ పోరాట స్ఫూర్తితో మరో ఉద్యమానికి సిద్ధం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**







రైతన్నల పంటలను కాపాడేందుకు మరోసారి పోరాటానికి సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద రైతుల పంటలు ఎండిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. సెప్టెంబర్ 14లోపు ఎడమ కాలువకు నీటిని ఎప్పుడు, ఎంత మేరకు విడుదల చేస్తారో స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. గడువులోగా స్పందించకపోతే వేలాది మంది రైతులతో కలిసి కోదాడ నుంచి హాలియా వరకు స్వయంగా పాదయాత్ర చేపడతానని ప్రకటించారు. మిర్యాలగూడలో గురువారం ఏర్పాటు చేసిన రైతు మహాధర్నాలో మాట్లాడిన కేటీఆర్.. సాగర్‌లో ప్రస్తుతం 180 టీఎంసీల నీరు ఉన్నప్పటికీ ఎడమ కాలువ రైతులకు చుక్క నీరు ఇవ్వకపోవడం దారుణమన్నారు. నీళ్లు లేక కాదు.. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఈ సీజన్‌లో నీటిని విడుదల చేసే అవకాశం పూర్తిగా ఉన్నప్పటికీ ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ వ్యవసాయ రంగం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ అన్నపూర్ణగా, ధాన్య భాండాగారంగా మారిందని చెప్పారు. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వరి ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచిందని, తెలంగాణ రైస్‌బౌల్‌గా పేరుగాంచిన మిర్యాలగూడ పచ్చని మాగాణాలతో కళకళలాడిందని తెలిపారు. కానీ నేడు అదే ప్రాంతంలో రైతులు తమ పంటలకు నీళ్లు కావాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.

మిర్యాలగూడ మాత్రమే కాకుండా హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, కోదాడ, సూర్యాపేట, నల్లగొండ, నకిరేకల్ సహా సాగర్ ఎడమ కాలువ కింద ఉన్న రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉందన్నారు. కేసీఆర్ పాలనలో ధీమాగా వ్యవసాయం చేసిన రైతులు నేడు పంటలు ఎండిపోతుంటే నీళు వస్తాయో రావో తెలియని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. రెండు లక్షల రుణమాఫీ, రైతులకు పెరిగిన ఆర్థిక సాయం, కౌలు రైతులకు మద్దతు, పంటలకు బోనస్ వంటి హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు వాటిని విస్మరించిందని ఆరోపించారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి రైతులను మభ్యపెట్టారని మండిపడ్డారు. రైతులు కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నేడు మోసపోయామని భావించే పరిస్థితి వచ్చిందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారి కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నా స్పందించడం లేదని విమర్శించారు. సాగర్ ఎడమ కాలువ రైతుల సమస్య కోసం 2003లో కేసీఆర్ చేపట్టిన కోదాడ-హాలియా పాదయాత్రను కేటీఆర్ గుర్తుచేశారు. అప్పటి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు నీరు విడుదల చేయించడంలో కేసీఆర్ విజయం సాధించారని చెప్పారు. అదే పోరాట స్ఫూర్తితో ఇప్పుడు మరోసారి రైతుల కోసం పాదయాత్రకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. సెప్టెంబర్ 14లోపు ఎడమ కాలువకు నీటిని ఎప్పుడు విడుదల చేస్తారు? ఎన్ని తడులకు నీళ్లు ఇస్తారు? ఎంత మేరకు నీరు అందిస్తారు? అనే విషయాలపై స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలి. లేకుంటే వేలాది మంది రైతులతో కలిసి కోదాడ నుంచి హాలియా వరకు నేనే స్వయంగా పాదయాత్ర చేస్తా" అని కేటీఆర్ స్పష్టం చేశారు. నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో సాగర్ ఆయకట్టు రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, నీటిపారుదల శాఖ రైతుల ఆవేదనను అర్థం చేసుకుని వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. రైతులను అనిశ్చితిలో ఉంచకుండా పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు అండగా కేసీఆర్ ఉన్నారని, బీఆర్ఎస్ మొత్తం రైతాంగం పక్షాన నిలుస్తుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. అసెంబ్లీలోనూ రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అక్కడ సమాధానం రాకపోతే ప్రజాక్షేత్రంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. రైతుల కళ్ల ముందే పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి. ప్రభుత్వం స్పందించకపోతే కేసీఆర్ స్ఫూర్తితో రైతన్నలతో కలిసి పాదయాత్ర చేసి వారి హక్కుల కోసం పోరాడతాం" అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ మహా ధర్నాలో మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జి. జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, రవీంద్ర కుమార్ నాయక్, గాదరి కిషోర్ కుమార్, నల్లబోతు భాస్కరరావు, నోముల భగత్, నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నకిరేకల్ పర్యటన

**-- ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశం**

**-- నూతన ప్రాంతీయ వైద్యశాల ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**-- ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్ చంద్రశేఖర్**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నకిరేకల్ పర్యటన ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం అయన నకిరేకల్ పట్టణంలో ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈనెల 5న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నకిరేకల్ పట్టణం లో నూతనంగా నిర్మించిన ప్రాంతీయ వైద్యశాలను ప్రారంభించనున్నారు. అంతేకాక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇంటిగ్రేటెడ్ మండల్ ఆఫీస్ కాంప్లెక్స్, అలాగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ప్రాంతీయ వైద్యశాలలో ప్రారంభోత్సవ ఏర్పాట్లను, శిలాఫలకం ఏర్పాటు చేయాలని, ఆస్పత్రి ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని, ఆస్పత్రిలో లైటింగ్ తో పాటు, పూలతో డెకరేషన్ చేయించాలని, బిల్డింగ్ మొత్తాన్ని ఆటోమేటిక్ బల్బుల ద్వారా విద్యుత్ దీపాలతో అలంకరించాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాక రాష్ట్ర ముఖ్యమంత్రి ఆస్పత్రిలో ప్రారంభించే వివిధ విభాగాలను కూడా సిద్ధం చేసి ఉంచాలని, సూపరింటీండెంట్ గది తో పాటు, ఆస్పత్రిలోని అన్ని విభాగాలు, టాయిలెట్లు, లిఫ్ట్, ఆపరేషన్ థియేటర్లు, వార్డులు, ప్రతీ విభాగాన్ని ముందే శుభ్రపరచి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆస్పత్రిలో స్టాండ్ బై జనరేటర్ కూడా సిద్ధంగా ఉంచాలని డిసిహెచ్ఎస్ మాతృ నాయక్, సూపరింటెండెంట్ శోభ రాణిలను ఆదేశించారు. అనంతరం పక్కనే ఉన్న స్టేడియం గ్రౌండ్లో ఏర్పాటు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. సభా వేదిక ,వాహనాల పార్కింగ్ ,వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ఏర్పాటు చేసే శిలాఫలకాలు, బ్యారికేడింగ్, బహిరంగ సభ కు హాజరయ్యే ప్రజా ప్రతినిధులు , అధికారులు, ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు, కుర్చీలు, టెంట్లు, తాగునీరు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ వివిఎం పాఠశాల గ్రౌండ్లో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ ఏర్పాట్లను కూడా పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా హెలిప్యాడ్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. వివి ఏం పాఠశాల గ్రౌండ్లో డబుల్ బ్యారికెడింగ్ తో పాటు ,లైటింగ్, గ్రీన్ రూమ్ ఏర్పాట్లను చేయాలని, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ మాతృనాయక్, ఆర్ అండ్ బి ఎస్ఈ పున్నమోహన్, ఈఈ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సతీష్, తహసిల్దార్ యశ్వంత్, పోలీసు, రెవెన్యూ, ఫైర్, ఎక్సైజ్, శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# నాగం శ్రీదేవిని పరామర్శించిన ఎంపీ డీకే అరుణ

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**

సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి తల్లి శ్రీదేవిని ఎంపీ డీకే అరుణ పరామర్శించారు. నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై ఇటీవల జరిగిన దాడి సమయంలో ఇంట్లోనే ఉన్న ఆయన తల్లి శ్రీదేవి తీవ్ర భయాందోళనకు గురై గుండెపోటుకు గురయ్యారు. దీంతో ఆమెను కుటుంబ సభ్యులు సికింద్రాబాద్‌లోని యశోదా ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీ డీకే అరుణ యశోదా ఆసుపత్రికి వెళ్లి శ్రీదేవిని పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. శ్రీదేవి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎంపీ డీకే అరుణ తెలిపారు. అదేవిధంగా నాగం వర్షిత్ రెడ్డికి ధైర్యం చెబుతూ, ఈ కష్ట సమయంలో పార్టీ ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



# అవినీతి అభివృద్ధిపై అసెంబ్లీలో తేల్చుకుందాం రండి.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్..

**జగిత్యాల/ధర్మపురి, సెప్టెంబర్ 3 (అక్షర కలం)**



వెయ్యి రోజుల ప్రజాపాలన ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిపై, బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న అవినీతి ఆరోపణలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను తీసుకురావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ సవాల్ విసిరారు. జగిత్యాల జిల్లా ధర్మపురి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరి గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2023 డిసెంబర్ లో రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకొని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. వెయ్యి రోజులుగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలతో పాటు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ యాస భాషతో ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పార్లమెంటులో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీని ఏక వచనంతో సంబోధించడం కేటీఆర్ హరీష్ రావుల అహంకారానికి నిదర్శనమని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలో నాలుగు గ్యారంటీలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మరో రెండు గ్యారెంటీలను అమలు చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఉచిత విద్యుత్తు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ళను నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు.

# ప్రజా పాలన వెయ్యి రోజుల సంబరాలు

**తుంగతుర్తి సెప్టెంబర్ 3 (అక్షర కలం)**



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రం చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యుడు మండల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలను మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రేగటి రవి మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తి చేసుకొని సంక్షేమ అభివృద్ధిలో ముందుకు సాగుతోందని అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి వర్గానికి కుటుంబానికి చేరుతున్నాయి అన్నారు. విద్యా వైద్యానికి ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్రంలో సుభిక్ష పరిపాలన కొనసాగుతుందని తుంగతుర్తి నియోజకవర్గం లో గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే మందుల సామేల్ నేతృత్వంలో జోరుగా గ్రామాల్లో విరాజిల్లుతున్నాయన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో తుంగతుర్తి నియోజకవర్గం వెనుకబడిన పరిస్థితిని గమనించి ఈ ప్రాంత బిడ్డగా ఎమ్మెల్యే సామేల్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ నిత్యం జనం మధ్యలో సమస్యలను తెలుసుకొని ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపాన సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు అందేలా చేస్తున్నారని ఎమ్మెల్యే సేవలను కొనియాడారు. అనతి కాలంలోనే తుంగతుర్తి నియోజకవర్గానికి 2500 కోట్ల రూపాయలను అభివృద్ధి కార్యక్రమాలకు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని ముందంజలో ఉండేందుకు కృషి చేస్తున్నందున ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్యక్షుడు సుంకారి జనార్ధన్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు, గ్రామ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ఘనంగా 'ప్రజా పాలన' 1000 రోజుల సంబరాలు




**అక్షరకలం వలిగొండ**

?తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ వంటి పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు మేలు జరుగుతోందన్నారు. వేల కోట్ల నిధులతో ఆలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ చేర్చాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# చిట్యాల మార్కెట్ యార్డులో నూతన పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభం

**చిట్యాల, సెప్టెంబర్ 3 (అక్షర కలం)**



పాడి రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పాల శీతలీకరణ కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదారులైన రైతులకు రూ.20 లక్షల విలువైన చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన శీతలీకరణ కేంద్రం ఏర్పాటుతో చిట్యాల పరిసర ప్రాంతాల పాడి రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. పాల నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పాడి రైతుల సంక్షేమం, పాల ఉత్పత్తి పెంపు, వారి ఆదాయాన్ని మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యమని వేముల వీరేశం అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద్-మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పందిరి గీత-రమేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సామెల్

**తుంగతుర్తి సెప్టెంబర్ 3 (అక్షర కలం)**



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం తుంగతుర్తి, నూతనకల్, మద్దిరాల, జాజిరెడ్డిగూడెం, నాగారం, తిరుమలగిరి మండలాలకు చెందిన స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళల సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో ఒక రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. మహిళల కోసం ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం ,వడ్డీ లేని రుణాలు ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రేగటి రవి, సుంకరి జనార్ధన్, ఎమ్మార్వో దయానంద, వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ నిరంతర పోరాటం

## పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**



కాంగ్రెస్ పార్టీ 420 మోసాలపై బీఆర్ఎస్ చేపట్టిన పోరాటంలో భాగంగా గురువారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో విద్యార్థులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, జీవో 97ను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలనలో విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తీవ్ర అన్యాయం చేస్తోందని ఆయన విమర్శించారు. విద్యార్థులు, యువతకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున నిరంతరం పోరాటం చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, కాలేజీ విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, అర్హులైన నిరుద్యోగ యువతకు నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి, అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అదేవిధంగా జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేసి, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడకుండా, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. విద్యార్థులు, యువత హక్కుల కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, విద్యార్థి, యువజన నాయకులు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, విద్యార్థులు, ఎంవీపీఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి దేవాలయ శిఖర ప్రతిష్టాపన వేడుకలు

### –తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**



సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ శిఖర ప్రతిష్టాపన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో గురువారం అమ్మవారికి పదివేల పసుపు కొమ్మలతో ప్రత్యేకంగా అలంకరించారు. జ్యోతిర్వాస్తు విద్యాపీఠం, మహేశ్వర శర్మ సిద్ధాంతి వైదిక పర్యవేక్షణలో వాసవీ మాతకు మహాభిషేకం, లక్ష పుష్పార్చన, కృత్తికా నక్షత్ర పూజ, శిఖర సంస్కారములు, సహస్ర లింగార్చన, ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రయాగం, శిఖర ప్రతిష్ఠ, క్షీరాభిషేకం, పూర్ణాహుతి, మహోదాశీర్వచనం తదితర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి జూలకంటి మల్లేశం, ఉపాధ్యక్షుడు మ్యాడం రాధా కిషన్, కార్యనిర్వాహక కార్యదర్శి కొంపల్లి విద్యాసాగర్, ఆలయ కమిటీ సభ్యులు జూలకంటి బుచ్చిలింగం, ఆమేటి ప్రభులింగం, ఆమేటి రాజయ్యతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విజయోత్సవ సంబరాలు

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి మండలంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పార్టీ అధిష్టానం ఆదేశాలు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపు మేరకు సంగారెడ్డి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల మీదుగా కొనసాగిన బైక్ ర్యాలీ తాళ్లపల్లికి చేరుకుంది. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 1000 రోజుల్లో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పలు కీలక కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువైందని పేర్కొన్నారు. విజయోత్సవ ర్యాలీలో వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఖలీల్, తాళ్లపల్లి సర్పంచ్ ప్రవీణ్, ఇస్మాయిల్ ఖాన్‌పేట్ సర్పంచ్ మంజుల బలరాం, సాయి, లక్ష్మారెడ్డి, రఘురాంరెడ్డి, జావీద్, దుల్యానాయక్ పాల్గొన్నారు.

## యూరియా సమస్యలు పరిష్కరించాలి

**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 03:**

సిద్దిపేట జిల్లా బి.ఎల్.బి పార్టీ ఆధ్వర్యంలో యూరియా సమస్య పరిష్కారం మరియు ఫర్టిలైజర్ షాపులపై నియంత్రణ గురించి సిద్దిపేట జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు తలారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న మరియు ఇబ్బందులపై సమగ్ర విచారణ జరపాలని ఆన్లైన్లో కొత్తగా తీసుకువచ్చిన ప్రేమ్ వర్క్ ఫర్టిలైజర్ సేల్ ఆప్ లో డివిజన్ స్థాయిలో ఆన్లైన్ చేయడం వల్ల ఎవరు ఎక్కడ నుండి బుక్ చేస్తున్నారో తెలియడం లేదని అదేవిధంగా నిమిషాల్లో వ్యవధిలో స్టార్ట్ జీరో చూపిస్తుంది అని తద్వారా ప్రాబ్లమ్స్ ఎక్కువగా ఉంది మరియు ఫర్టిలైజర్స్ షాపు వచ్చే స్టాక్ ను ఆన్లైన్లో ఫర్టిలైజర్ షాపు వాళ్లు బుక్ చేసేటప్పుడు సంబంధిత అగ్రికల్చర్ గారి ఆధ్వర్యంలో బుక్ చేసే విధంగా చర్య తీసుకోవాలని షాప్ ల పై నియంత్రణ చేసి స్టాకు ను పక్కదారి పట్టకుండా చూడాలని షాప్ ల వారు సిండికేటు అయ్యి రైతుల వద్ద నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని వారిని గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా ఎఫ్ ఎఫ్ స్ యాప్ డివిజన్ స్థాయిలో కాకుండా మండల స్థాయిలో ఆన్లైన్ విధానం ఆప్ ను దీనిని డెవలప్ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దబ్బేట ఆనంద్, రాజు, భగవాన పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 03:**






శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని దర్గపల్లి ప్రభుత్వ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికమ్మల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ అలరించారు. చిన్నారుల సంప్రదాయ వేషధారణలు, చక్కటి ప్రదర్శనలు తల్లిదండ్రులను, గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ పెంబర్ల శైలజ రమేష్ మాట్లాడుతూ.. మన చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికలు, రాధమ్మ, వేషధారణలో పాల్గొనడం మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడానికి ఎంతో గొప్ప కార్యక్రమం. ఇలాంటి వేడుకలను ప్రతి సంవత్సరం మరింత ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు యాదవరెడ్డి, నాగలత, పరమేశ్వరి, పంచాయతీ సెక్రటరీ ఆంజనేయులు, వార్డు మెంబర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త దివ్యాంగుల పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి

**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 03:**



దివ్యాంగుల సమస్యలను పరిష్కరించి, గత మూడు సంవత్సరాలుగా కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన దివ్యాంగులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెమ్మసారం అశోక్ మాట్లాడుతూ కొత్త పెన్షన్ల విషయంలో ప్రభుత్వం పలుమార్లు తేదీలు ప్రకటిస్తూ దివ్యాంగులను అయోమయానికి గురిచేస్తోందని అన్నారు. జూన్ 2, ఆగస్టు 15, ఆగస్టు 16, సెప్టెంబర్ 2, సెప్టెంబర్ 3 వంటి తేదీల్లో కొత్త పెన్షన్లు అందుతాయని ఆశించినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా సెప్టెంబర్ 15 వరకు కొత్త పెన్షన్‌దారులు దరఖాస్తులు చేసుకోవాలని చెబుతున్నారని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసి, ధర్నాలు, ఆందోళనలు నిర్వహించి దివ్యాంగులు అలసిపోయారని అశోక్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని, గత మూడు సంవత్సరాలుగా కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు తక్షణమే పెన్షన్లు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి కొత్త పెన్షన్లను వెంటనే మంజూరు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులను సమీకరించి సచివాలయం, గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమాలు చేపడతామని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం తరఫున హెచ్చరించారు.

## భగవత్ గీత సృష్టికర్త శ్రీకృష్ణ'

**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 03:**



శ్రీ కృష్ణ జన్మాష్టమి పండుగను పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో నేడు గురువారం "కృష్ణాష్టమి" క్యాన్వాస్ చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. అందరికి శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగలు,సంస్కృతి సంప్రదాయాలను కళావంతం చేస్తాయన్నారు, శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ భారతీయులు జరుపుకునే ముఖ్య పండుగ. శ్రీకృష్ణ బోధనలే "భగవత్ గీతా" హిందూ మతం పవిత్ర గ్రంథం సృష్టి కర్త శ్రీకృష్ణుని జన్మదినమే శ్రీకృష్ణ జన్మాష్టమి. భగవత్ గీతా సారం ఒంటపట్టించుకుంటే ప్రపంచంలో ఎలాంటి కొట్లాటలు ఉండవు. స్వార్థం గర్వం అహంకారం ఆవరిస్తే ఉన్మాదం మనిషిని దుర్మార్గునిగా మారుస్తుందని భగవత్ గీత నొక్కివక్కాణించు చున్నది. శ్రీకృష్ణుని బోధనలు ప్రతిఒక్కరికి కనువిప్పు కావాలని అందరు సుఖశాంతులతో ఐకమత్యంగా భిన్నత్వంలో ఏకత్వంగా బతకాలని, తెలంగాణ రాష్ట్రం అన్నింటా ముందుండి భారతదేశం ప్రపంచానికే మార్గదర్శనం కావాలని మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాక్షించారు. కార్యక్రమంలో ఆర్ ఏ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రూబీనారుస్తుం, మొహ్మద్ సాధిక్ ఎండి రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్‌బీ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 3:**



గురువారం సచివాలయంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు ఆర్అండ్‌బీ రోడ్లకు మంజూర్లు ఇవ్వడంతో పాటు, ఇప్పటికే మంజూరైన రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సిద్దిపేట--ఎల్కతుర్తి జాతీయ రహదారి పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పొన్నం కోరారు. రహదారిపై పెండింగ్‌లో ఉన్న కల్వర్టుల నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు మిట్టపల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ పనులు పూర్తయితే వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని మంత్రి తెలిపారు. ఎల్కతుర్తి జంక్షన్ వద్ద బాటిల్‌నెక్ సమస్యను పరిష్కరించాలని కరీంనగర్, హనుమకొండ, సిద్దిపేట వైపు వెళ్లే రహదారులు కలిసే ప్రాంతంలో రోడ్డు ఇరుకుగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ నేపథ్యంలో జంక్షన్ వద్ద రహదారిని విస్తరించి బాటిల్‌నెక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. కరీంనగర్--ఎల్కతుర్తి,-- హనుమకొండ మధ్య కొనసాగుతున్న రోడ్డు పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రోడ్డు మౌలిక వసతులు అత్యంత కీలకమని, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955

# కారు చీకట్లో కాంతిపుంజం జగదీష్ కాలనీ ప్రాథమికోన్నత పాఠశాల. మండల విద్యాశాఖ అధికారి.

అక్షర కలం / భద్రాచలం

భద్రాచలం శివారులో బలహీన బడుగు వర్గాల పిల్లల అభ్యున్నతి కొరకు కారు చీకట్లో కాంతిపుంజం లా జగదీష్ కాలనీ ప్రాథమికోన్నత పాఠశాల నిరంతరం కృషి చేస్తుందని మండల విద్యాశాఖాధికారి బెక్కంటి శ్రీనివాస్ రావు అభిప్రాయం వ్యక్తం చేశారు.పాఠశాల పర్యవేక్షణలో భాగంగా గురువారం నాడు మండల విద్యాశాఖ అధికారి ఆకస్మికంగా పాఠశాల సందర్శించారు.పాఠశాల సమయానికి కంటే ముందు పాఠశాల ఆవరణంలో చేరుకున్న మండల విద్యాశాఖ అధికారి అక్కడున్న విద్యార్థులతో సుమారు 15 నిమిషాలు ముఖాముఖి నిర్వహించి వారిలోని అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు.అదేవిధంగా పాఠశాలలో పరిశుభ్రత పచ్చదనాన్ని పరిశీలించి అనంతరం విద్యార్థుల మరుగుదొడ్లను సైతం తిరిగి తిరిగి పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచి పాఠశాల స్వచ్ఛ మిత్ర సేవకురాలు యొక్కకృషికి ప్రత్యేకంగాఅభినందనలుతెలియజేశారు.పాఠశాల విద్యార్థుల క్రమశిక్షణ చూసి ఉపాధ్యాయుల నిరంతర కృషికి




అభినందనలుతెలియజేశారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్న భోజనంలో కొన్ని సూచనలు చేస్తూ మధ్యాహ్న భోజన శాల ముందు ఎం డి ఎం లోగోను మెనూ రంగులతో రాయించాలని.ప్రధానోపాధ్యాయులకు సూచన చేశారు.పాఠశాల బోర్డులను చూసి ఆ వార్డుకే అందం తెచ్చే విధంగా, దారిన వెళ్లే చూపర్ల ను సైతం ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయ కృషికి అభినందనలు తెలియజేశారు.ఈ నేపథ్యంలో ప్రాథమిక విద్య పునాది అయినటువంటి ఎఫ్.ఎల్. ఎన్ సామర్థ్యాల సాధనపై నిరంతరం కృషి చేయాలని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కోరారు.అదేవిధంగా పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి సాయంత్రము ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిలో కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.పాఠశాలలో పాఠశాల కాల నిర్ణయపట్టికలోఆటలకు,సాంస్కృతిక కార్యక్రమాలకు అవకాశం కల్పించి పిల్లల్లోని అంతర్గత సామర్థ్యాలను అభివృద్ధి దిశగా పనిచేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పాఠశాలకు ప్రత్యేక నిర్వహించే స్వచ్ఛ విద్యాలయ పురస్కార విభాగంలో అన్ని అంశాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి జిల్లా స్థాయిలో అవార్డు కైవసం చేసుకోవాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పాఠశాల ప్రార్థన కంటే 25 నిమిషాలు ముందుగా హాజరైన ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయ బృందానికిఅభినందనలుతెలియజేశారు.పాఠశాల పర్యవేక్షణ అనంతరం ఉపాధ్యాయ సమావేశం నిర్వహించి తరగతి గదిలో కచ్చితంగా పాటించాల్సిన అంశాలపై దిశా నిర్దేశం చేశారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులతో కలిసి మండల విద్యాశాఖ అధికారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమాదేవి, విజయ, నాగమణి, సైదులు, ఆశలత, మాధవి, స్వచ్ఛమిత్ర, మధ్యాహ్న భోజన ఏజెన్సీ రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.




# గుండె , ఊపిరితిత్తుల వైఫల్యంలో ఎకమో కీలక ప్రాణాధార చికిత్స

## ఖమ్మంలో యశోద మెడికల్ సెంటర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : తీవ్రమైన గుండె లేదా ఊపిరితిత్తుల వైఫల్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ (ఎకమో) ఒక కీలకమైన అధునాతన ప్రాణాధార చికిత్సగా ఉపయోగపడుతుందని యశోద హాస్పిటల్స్ వైద్యులు తెలిపారు . ఖమ్మంలోని యశోద మెడికల్ సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ డి. మధు కిరణ్ , డాక్టర్ వినీత్ ఇలాపురం , డాక్టర్ బి. అభిషేక్ మాట్లాడుతూ హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్‌లో అత్యాధునిక వైద్య మౌలిక సదుపాయాలు , అనుభవజ్ఞులైన నిపుణుల బృందం మరియు అధునాతన చికిత్సా విధానాలతో ఎకమో సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు . ఎకమో ఎలా పనిచేస్తుంది ? ఎకమో లో ప్రత్యేకమైన కాన్యులాల ద్వారా రోగి శరీరం నుంచి రక్తాన్ని బయటకు తీసి , ఎకమో సర్క్యూట్‌లోని మెంబ్రేన్ ఆక్సిజినేటర్




ద్వారా రక్తంలోకి ఆక్సిజన్‌ను అందించి , కార్బన్ డయాక్సైడ్‌ను తొలగిస్తారు . అనంతరం ఆక్సిజన్‌తో సమృద్ధిగా ఉన్న రక్తాన్ని తిరిగి రోగి శరీరంలోకి పంపిస్తారు. ఈ విధంగా ఎకమో కొంతకాలం పాటు ఊపిరితిత్తుల పనితీరుకు, అవసరమైన సందర్భాల్లో గుండె పనితీరుకు కూడా మద్దతు అందించే కృత్రిమ జీవనాధార వ్యవస్థగా పనిచేస్తుంది . తీవ్రమైన గుండెపోటు కారణంగా ఏర్పడిన కార్డియోజెనిక్ షాక్ , తీవ్రమైన గుండె వైఫల్యం , తీవ్రమైన శ్వాసకోశ వైఫల్యం ( ఏ ఆర్ డి ఎస్ ) , ఊపిరితిత్తుల వైఫల్యం వంటి ప్రాణాపాయ పరిస్థితుల్లో, ఎంపిక చేసిన రోగులకు ఎకమో ప్రాణాలను నిలబెట్టే వంతెనగా (బ్రిడ్జి థెరపీ) ఉపయోగపడుతుందని వైద్యులు వివరించారు . అలాగే గుండె లేదా ఊపిరితిత్తుల మార్పిడి (ట్రాన్స్‌ప్లాంటేషన్) కోసం ఎదురుచూస్తున్న లేదా మార్పిడికి సిద్ధమవుతున్న ఎంపిక చేసిన రోగులకు కూడా ఎకమో కీలకమైన మద్దతును అందించగలదని తెలిపారు . ఎకమో లో ప్రధానంగా వి ఏ - ఎకమో ( వినో - అరటీరియల్ ఎకమో ) మరియు వి వి - ఎకమో ( వినో - వేనొస్ ఎకమో ) అనే రెండు విధానాలు ఉంటాయి. గుండె పనితీరుకు కూడా మద్దతు అవసరమైన సందర్భాల్లో వి ఏ - ఎకమో ను ప్రధానంగా తీవ్రమైన ఊపిరితిత్తుల వైఫల్యంలో గుండె పనితీరు తగినంతగా ఉన్నప్పుడు వి వి - ఎకమో ను ఉపయోగిస్తామని వైద్యులు తెలిపారు . హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్‌లో అత్యంత అనుభవజ్ఞులైన వైద్యులు , సర్జన్లు , క్రిటికల్ కేర్ నిపుణుల సమన్వయంతో పాటు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం , కఠినమైన భద్రతా ప్రమాణాలు , వ్యక్తిగతీకరించిన చికిత్సా ప్రణాళిక మరియు సమగ్ర శస్త్రచికిత్సకు ముందు , అనంతర సంరక్షణ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఏ. శ్రీధర్ రావు, కె. బాలకృష్ణ పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

అక్షర కలం ఇల్లెందు ప్రతినిధి:-

ఈనెల 6,7,8 తేదీలలో కరీంనగర్ లో జరగబోయే ఏ ఐ టి యు సి తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య పిలుపునిచ్చారు. ఇల్లందు యునియన్ కార్యాలయం వద్ద గురువారం జరిగిన ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా




ఎఐటియుసి ఇల్లందు ఏరియా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిరసిస్తూ, కార్మికుల హక్కుల సాధన కోసం ఈ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు.సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే కుట్రలను తిప్పికొట్టడం- 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేయడం, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ బోనస్ సౌకర్యాలు పూర్తిగా అమలు చేయడం వంటి డిమాండ్లపై మహాసభల్లో చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.ఇల్లందు ఏరియా నుండి అత్యధిక సంఖ్యలో కార్మికులు మహాసభలకు తరలి వెళ్లి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, కేటిసి ఫిట్ కార్యదర్శి మాలోత్ హరిసింగ్, నాదేండ్ల శ్రీనివాస్ రెడ్డి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ అజ్మీరా కిషోర్, షెక్ వలి, జంగంపల్లి మోజెస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలని... --- సిలివేరి సత్యనారాయణ, దేవిలాల్ నాయక్.

అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-

రైతు వ్యతిరేక విధా నాలకు అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నేతలకు ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ ఉద్యమ నాయకులు సిల్వేరి సత్యనారాయణ, దేవిలాల్ నాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, ఇల్లెందు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఇల్లెందు మాజీ శాసనసభ్యురాలు హరిప్రియ సూచనలతో ? ఇల్లందు మండలంలో ని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రైతునాయకులు కలిసి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై బిఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం రైతు సదస్సును ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు, నాయకులు సిలివేరి సత్యనారాయణ



దేవి లాల్ నాయకులు మాట్లాడుతూ ?ఎన్నికల సమయంలో అధికారంలోకి రావడానికి వందలాది హామీలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీ, నేడు అధికారంలోకి వచ్చాక అన్నదాతలను నిలువునా మోసం చేస్తోందన్నారు. సాగు రంగాన్ని సంక్షోభంలో నెట్టివేస్తున్న ప్రభుత్వ వైఖరిపై రైతుల తరఫున బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా గళం ఎత్తుతుందని రైతులు పేర్కొన్నారు. ఎకరానికి రూ. 15,000 ఇస్తామని చెప్పి మాట తప్పిన ప్రభుత్వాన్ని నిలదీస్తూ, వెంటనే పెండింగ్‌లో ఉన్న పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. అర్హులైన ప్రతి రైతుకూ రూ. 5 లక్షల రైతు భీమా పరిహారాన్ని ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే అందించాలన్నారు. సన్న రకం ధాన్యానికి ఇస్తామన్న రూ. 500 బోనస్‌ను ఎలాంటి కొర్రీలు లేకుండా ప్రతి రైతుకూ అందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత సాగు సమయంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని, యూరియా ఇతర ఎరువుల కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించి, సరిపడస్టాక్ అందుబాటులో ఉంచాలన్నారు. ?కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక,రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ తన పోరాటాన్ని మరింత తీవ్రం చేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లాల్ సింగ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బండారి శీను, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కటకం పద్మావతి, తోట లలిత శారద, తెలంగాణ ఉద్యమ నాయకులు దేవిలాల్, మల్సూర్,డిసిసిబి డైరెక్టర్ లస్కర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి వెంకన్న, భద్రయ్య, సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డ్ మెంబెర్స్, మాజీ ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, చాంద్ పాషా, నీలం రాజశేఖర్, గిన్నారపు రాజేష్,ఈ సదస్సు లో పాల్గొన్నారు.

# సాగునీళ్లు ఇవ్వ చేతగాని అసమర్థ ప్రభుత్వం..!

అసైన్డ్ భూముల సంగతి అటకెక్కిందా..?

షాపుల్లో లేని యూరియా యాపుల్లో దొరుకుతుందా..?

హామీలను అటకెక్కించిన ముఖ్యమంత్రి.

రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ భారీ నిరసన ర్యాలీ.

అక్షర కలం/ పినపాక.

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తీవ్ర అన్యాయం చేసిందని బీఆర్ఎస్ అశ్వాపురం మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆరోపించా రు.రైతు సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో రైతుల కష్టాలు మరింత పెరిగాయని విమర్శించారు. రైతు రాజ్యం వస్తుందని ఆశిస్తే,రావణ రాజ్యం వచ్చింది అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోకుండా రైతాంగాన్ని ఇబ్బందులకు



గురిచేస్తోందని ఆరోపించారు.రైతు బీమా పథకాన్ని ఎత్తివేసారని, రుణమాఫీ అసంపూర్తి గా చేశారన్నారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేసిన రైతు బీమా వంటి పథకాలు రైతు కుటుంబాలకు భరోసా కల్పించాయని అన్నారు.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు బీమా విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు.అదే విధంగా రైతులకు హామీ ఇచ్చిన రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు.ఎన్నికల సమయంలో రైతులకు సంవత్సరానికి రైతు భరోసా కింద రూ.15 వేల చొప్పున అందిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు.పండించిన పంటకు గిట్టుబాటు ధర,సన్న వడ్లకు రూ.500 బోనస్,కౌలు రైతులకు రైతు భరోసా వంటి హామీలు ఇచ్చినా వాటి అమలులో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.కౌలు రైతులకు ఇస్తామన్న భరోసా ఏదని,రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని,ఆ హామీ అమలు పరిస్థితి ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలపై నిర్లక్ష్యం రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయడం లేదని బీఆర్ఎస్ నాయకుడు ఆరోపించారు.ధాన్యం కొనుగోలులో రైతులు ఇబ్బందులు పడుతున్నా రని,సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి చివరకు ఒక సీజన్ కు మాత్రమే పరిమితం చేశారని, దాన్ని ఈ సంవత్సరం ఏడు రకాల వడ్ల ను సాగు చేసిన వారికే అంటూ బోనస్‌ను బోగస్‌గా మార్చారని విమర్శించారు.యూరియా కోసం రైతుల అవస్థలు పడుతున్నారని ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని కోడి అమరేందర్ యాదవ్ అన్నారు.పంటల సాగు కీలక దశలో ఎరువులు సకాలంలో అందించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. యూరియా కోసం యాపులు పెట్టిన రాబందు ప్రభుత్వం అంటూ ఘాటుగా విమర్శించారు. రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో,సరిపడా అందించాలని డిమాండ్ చేశారు.

# "శ్రీకృష్ణ జన్మాష్టమి" పండుగ శుభాకాంక్షలు. ఐటీడీఏ పీవో బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ,




అక్షర కలం / భద్రాచలం

ఆదివాసి గిరిజన గ్రామాలలో పనిచేయుచున్న అధికారులకు, వివిధ కార్యాలయాలలో పనిచేయుచున్న రెవెన్యూ మరియు గిరిజన ఉద్యోగులకు, గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు, ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయంలో పనిచేయుచున్న అధికారులకు, సిబ్బందికి, గిరిజన గ్రామాలలో నివసిస్తున్న కుటుంబాలకు, శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకృష్ణుడు పుట్టినరోజు సందర్భంగా ఈ వేడుకను అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకుంటారని, హిందూ ఇతిహాసాలలో శ్రీమహావిష్ణువు ఎనిమిదవ అవతారం అని, శ్రీకృష్ణుడు జన్మ దినమును శ్రీకృష్ణ జన్మాష్టమి, గోకుల అష్టమి అని పిలుస్తారని, కృష్ణాష్టమి నాడు ప్రతి ఒక్కరు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారని, శ్రావణ మాసంలో లభించేపళ్ళు ,అటుకులు, బెల్లం, కలిపిన వెన్న ,పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడతారని అన్నారు. ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తారని, అందుకే ఆయనను ప్రజలంతా తమ దైవంగా కొలుస్తారని, ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే వారిని చిన్న కృష్ణుడితో పోలుస్తారని ,బాగా అల్లరి చేసే పిల్లలను చిన్ని కృష్ణుడు, అల్లరి కృష్ణుడు అని కొలుస్తారని, ఈ పండుగ ముఖ్యంగా చిన్నపిల్లల దేనని అన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ గిరిజన గ్రామాలలో చిన్నపిల్లలను శ్రీకృష్ణుడు గోపికల వస్త్రాధారణలతో తయారుచేసి ఊరంతా కలిసి సందడిగా ఉట్టి కొట్టి ఆనందంగా పండుగ జరుపుకుంటారని వారు తెలుపుతూ, మరి ఒకసారి అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ శుభాకాంక్షలు తెలుపు తున్నట్లు వారు తెలిపారు.

# ఇంటిని కూల్చి కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

--- విలేకరుల సమావేశంలో బాధితులు పోతనబోయిన నాగరాజు




అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం: రఘునాథపాలెం మండలం ఎంపీడీవో కార్యాలయం పక్కన తమకు చెందిన 1500 గజాల ఇంటి స్థలం ఉంది. సర్వేనెంబర్ 20/అ/20/ఇ/20/ఈ లో ఇంటి నెంబర్ 7-173 లో ఇల్లు ఉంది. ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని, అటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు పోతనబోయిన నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ.. 2006 నుండి 2026 వరకు నలుగురు వ్యక్తులు వరుస క్రమంలో విక్రయాలు జరిపారని, వాటి లింకు డాక్యుమెంట్లతో పాటు అన్ని అర్హతలు గల డాక్యుమెంట్తో గత సంవత్సరం 2025లో అట్టి స్థలాన్ని తాము కనుగోలు చేశామని, ఈ స్థలంతో ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు ముద్రబోయిన వెంకటేష్, చిక్కుల రామయ్య, బానోత్ ప్రవీణ్ అలియాస్ బాలు అనే వ్యక్తులు సెప్టెంబర్ 1, 2026న అర్ధరాత్రి జెసిపి సహాయంతో ఇంటిని కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి చంపుతామని బెదిరించారని ఆరోపించారు. జరిగిన ఘటనపై రఘునాథపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశామని, కేసు నమోదు అయినా కూడా వారి ఆగడాలు ఆగడంలేదని నిత్యం బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇట్టి విషయంపై పూర్తిస్థాయి విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని జిల్లా అధికారులను వేడుకుంటున్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఈగ పూర్ణ, కేతు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో విషాద రోడ్డు ప్రమాదం

అక్షర కలం/ మహబూబాబాద్:

మహబూబాబాద్, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి ఏకైక కుమారుడు శ్రీ వేద్ హైదరాబాద్‌లో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషాద ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు, విద్యాశాఖ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది.శ్రీ వేద్ మృతి పట్ల ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సత్యనారాయణమూర్తి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.






# నోటీసులు అందుకున్న ఓటర్లు సరైన డాక్యుమెంట్లు సమర్పించాలి.

**ఎస్ఐఆర్‌పై సెప్టెంబర్ 5, 6, 12, 13 తేదీల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు.**

**ఫామ్ 6, 7, 8లను సద్వినియోగం చేసుకోవాలి.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**

ఎలక్టోరల్ రోల్ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో సెప్టెంబర్ 5, 6, 12, 13 తేదీల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, నోటీసులు అందుకున్న ఓటర్లు ఎన్నికల సంఘం నిర్దేశించిన సరైన డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక ప్రచార దినాల్లో సంబంధిత బూత్ లెవల్ అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో నిర్దేశించిన సమయాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండి ఓటర్లకు అవసరమైన సేవలను అందించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాలో పేరు లేని అర్హులైన పౌరులు ఫారం--6 ద్వారా కొత్తగా తమ పేరును నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు జాబితాలోని ఏదైనా పేరుపై అభ్యంతరం వ్యక్తం చేయడం లేదా అనర్హులైన ఓటరు పేరును తొలగించేందుకు ఫారం--7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓటరు వివరాల్లో తప్పులను సరిచేయడం, నివాసం మారిన సందర్భంలో చిరునామా, తదితర వివరాలను మార్చడం, ఓటరు గుర్తింపు కార్డుకు సంబంధించిన అనుమతించబడిన సవరణల కోసం ఫారం--8 ను సమర్పించవచ్చని తెలిపారు.



ఎస్ఐఆర్ ప్రక్రియలో మ్యాపింగ్ కాని, అనామిలిసు జాబితాలో ఏ, బి, సి కేటగిరీలో ఉన్న ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన ఏవేని ధ్రువపత్రాలను సమర్పించాన్నారు. ఏ కేటగిరీలో 01.07.1987కు ముందు జన్మించిన ఓటర్లు ఉంటారని, ఎన్నికల సంఘం నిర్దేశించిన ధృవపత్రాల్లో తమకు సంబంధించిన ఏదైనా ఒక పత్రం సమర్పించాలన్నారు. బీ కేటగిరీలో 01.07.1987 నుంచి 02.12.2004 వరకు జన్మించిన ఓటర్లు ఉంటారని, వీరు తమతోపాటు వారి తల్లిదండ్రుల్లో ఎవరిదైనా ఒక ధ్రువపత్రం అంటే మొత్తం రెండు డాక్యుమెంట్స్ సమర్పించాల్సి ఉంటుందన్నారు. సి కేటగిరీలో 02.12.2004 తర్వాత జన్మించిన ఓటర్లు వస్తారని, వీరు తమకు సంబంధించిన ఒక పత్రం తో పాటు తల్లి, తండ్రి ఇద్దరికీ సంబంధించిన పత్రాలు కలిపి మొత్తం మూడు డాక్యుమెంట్స్ సమర్పించాలనీ పేర్కొన్నారు.

# గ్యారెంటీ కార్డ్ కరపత్రాల ప్రదర్శన పంపిణీ :.....

**- బీఆర్ఎస్ మరికల్ మండల నాయకులు సురిటి చంద్రశేఖర్.....**



**నారాయణపేట, సెప్టెంబర్, 03 (అక్షర కలం)**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కరపత్రల పంపిణీ కార్యక్రమాన్ని మరికల్ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సురిటి చంద్రశేఖర్ అధ్వారంలో నిర్వహించారు. మరికల్ మండల కేంద్రంలోని ప్రతి దుకాణదారులకు, వాహనదారులకు, కూరగాయల షాపులలో, జీపుదారులకు ప్రయాణికులకు ఎన్నికల గ్యారెంటీ ప్రకారం ఇవ్వాల్సిన కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో రైతులకు రైతు భరోసా, వరి పంట బోనస్, విద్యార్థులకు రావాల్సిన స్కూటీ బాకీ, ఫీజు రీయింబర్స్మెంట్, దివ్యాంగులకు పెన్షన్, వృద్ధులకు పింఛన్ 4000 అందాల్సిన బాకీలు, మహిళలకు ప్రతినెల 2500 ఇవ్వాల్సిన హామీ, షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకం బాకీ, పేద ప్రజలకు అందాల్సిన అనేక సంక్షేమ పథకాలు ఎన్నికలు చేసిన వాటిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ నోబుల్ హైస్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి :

**నారాయణపేట, సెప్టెంబర్, 03, (అక్షర కలం)**

మరికల్ :నోబుల్ హైస్కూల్లో గురువారం శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రిన్సిపల్ నవనీత, పాఠశాల కరస్పాండెంట్ అనిల్ కుమార్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని పాటలు, నాటికలు మరియు భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు కృష్ణాష్టమి పూర్వపరంపర, విశేష గురించి వివరించగా విద్యార్థులకు ధర్మ, సత్యమార్గ సూచనలు అందజేశారు. ఉపాధ్యాయులు జ్యోతి, అనిల్ కుమార్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో కీలకంగా పాల్గొన్నారు. ప్రిన్సిపల్ నవనీత ఈ ప్రభావశీల కార్యక్రమాల ద్వారా సాంస్కృతిక విలువలు, సామూహిక భావాన్ని పెంపొందించడం లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు ఉత్సవానికి ఆకర్షణగా మారాయని తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది ప్రశంసించారు. కార్యక్రమం ఫోటోలు తీసుకొని ఘనంగా ముగిసింది.



# నర్సరీలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకొని లైసెన్స్ పొందాలి

## జిల్లా ఉద్యాన అధికారి జి. రాజ్ కుమార్

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**

జిల్లాలోని వివిధ మండలాల్లో 30 కూరగాయల నర్సరీలు ఉన్నాయని, ప్రతి నర్సరీ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకొని లైసెన్స్ పొందాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి.రాజ్ కుమార్ సూచించారు. గురువారం గద్వాల మండల కేంద్రంలోని పలు కూరగాయల నర్సరీలను పరిశీలించారు. నర్సరీల నిర్వహణ,మొక్కల నాణ్యత,రిజిస్ట్రేషన్,లైసెన్స్ తదితర అంశాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.నిబంధనలు పాటించకుండా నర్సరీలను నిర్వహిస్తే ఉద్యాన నర్సరీల రిజిస్ట్రేషన్ మరియు క్రమబద్ధీకరణ చట్టం--2010 (ఛాష్ 13 శీట 2010), తెలంగాణ ఉద్యాన నర్సరీల రిజిస్ట్రేషన్ రూల్స్--2017 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొన్ని నర్సరీలు ప్రభుత్వ అనుమతి, రిజిస్ట్రేషన్ లేకుండా నాసిరకం నారు,మొక్కలను విక్రయిస్తున్నట్లు, రైతులకు బిల్లులు ఇవ్వడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి నర్సరీలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులకు నాణ్యమైన,



ఆరోగ్యకరమైన,చీడపీడలు లేని కూరగాయల నారు,పండ్లు,పూల మొక్కలను అందించడమే నర్సరీ చట్టం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.కూరగాయల నారును సాంప్రదాయ పద్ధతిలో కాకుండా షేడ్‌నెట్ నర్సరీలు, ప్రోట్రేలలో శాస్త్రీయ పద్ధతుల్లో ఉత్పత్తి చేసి రైతులకు అందించాలని సూచించారు.మొక్కల నాణ్యత, పరిమాణం మరియు ప్రమాణాలకు అనుగుణంగా ధర నిర్ణయించడం, నాణ్యమైన తల్లి మొక్కలను నిర్వహించడం కూడా చట్టం ముఖ్య ఉద్దేశ్యాల్లో భాగమన్నారు.నర్సరీ రిజిస్ట్రేషన్ కోసం నర్సరీ పూర్తి చిరునామా,దరఖాస్తుదారుని ఫోటో,భూమి పత్రాలు/పట్టాదారు పాస్‌బుక్/లీజ్ అగ్రిమెంట్, ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్వేయర్ ద్వారా రూపొందించిన లేఅవుట్ మ్యాప్, నర్సరీలోని వసతుల వివరాలు, భూసార మరియు నీటి నాణ్యత పరీక్ష నివేదికలు, గత మూడు సంవత్సరాల మొక్కల ఉత్పత్తి వివరాలు,నర్సరీ డిజిటల్ ఫోటోగ్రాఫ్,రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించిన రశీదు తదితర పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.రైతులు మొక్కలు,నారు కొనుగోలు చేసే సమయంలో రిజిస్ట్రేషన్ మరియు లైసెన్స్ కలిగిన నర్సరీల నుంచే కొనుగోలు చేసి తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి సూచించారు.ఈ కార్యక్రమంలో గద్వాల ఉద్యాన అధికారి ఎం.రాజశేఖర్,నర్సరీ నిర్వాహకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్ఐసీ 70వ వసంతోత్సవ వారోత్సవాలు

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) 70వ వసంతోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం గద్వాల ఎల్ఐసీ బ్రాంచ్ ఆధ్వర్యంలో రెండో రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఐసీ పాలసీలు, సంస్థ అందిస్తున్న వివిధ సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు.గద్వాల ఎల్ఐసీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ బియ్యం బజార్, రాఘవేంద్ర కాలనీ, కిష్టారెడ్డి బంగ్లా, గాంధీ చౌక్, పాత బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, రాజీవ్ మార్గ్ మీదుగా సాగింది. సుమారు 5.30



కిలోమీటర్ల మేర నిర్వహించిన ఈ ర్యాలీలో ఎల్ఐసీ అధికారులు, ఉద్యోగులు, ఏజెంట్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎల్ఐసీ ఎంప్లాయీస్ యూనియన్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ 1956 సెప్టెంబర్ 1న దేశంలోని 245 ప్రైవేట్ జీవిత బీమా సంస్థలను జాతీయం చేసి ఎల్ఐసీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 'ప్రజల సొమ్ము ప్రజల శ్రేయస్సుకే' అనే లక్ష్యంతో ప్రారంభమైన ఎల్ఐసీ ఏడు దశాబ్దాలుగా దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తోందన్నారు. దేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి భారీగా పెట్టుబడులు అందిస్తోందని పేర్కొన్నారు.2026 మార్చి నాటికి దేశవ్యాప్తంగా 14.57 లక్షలకు పైగా ఏజెంట్లు, 3,836 కార్యాలయాలతో ఎల్ఐసీ విస్తరించిందని తెలిపారు. సంస్థకు 25.35 కోట్లకు పైగా వ్యక్తిగత పాలసీలు, 10 కోట్లకు పైగా గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీలు ఉన్నాయని వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.9.79 లక్షల కోట్ల ఆదాయం, రూ.5.35 లక్షల కోట్ల ప్రీమియం ఆదాయం నమోదు చేసినట్లు చెప్పారు. పాలసీదారులకు రూ.3.12 లక్షల కోట్లకు పైగా క్లెయిమ్‌లు చెల్లించినట్లు పేర్కొన్నారు.23 ప్రైవేట్ బీమా సంస్థలతో పోటీ పడుతూ 65.16 శాతం మార్కెట్ వాటాతో ఎల్ఐసీ అగ్రస్థానంలో కొనసాగుతోందని రంగారావు తెలిపారు. దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా మరో 14 దేశాల్లోనూ ఎల్ఐసీ తన సేవలను విస్తరించిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కులశేఖర్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ పి. శ్రీనివాసులు, ఏవో సత్యనారాయణ, లియాఫీ అధ్యక్షులు ఆనంద్, ప్రధాన కార్యదర్శి రేమట మురళి, కోశాధికారి దేవేందర్, మాజీ అధ్యక్షులు పెద్ద ఇస్మాయిల్, సూరగౌని శ్రీనివాస్ గౌడ్, రజాక్, మల్లికార్జున్ గౌడ్, సీనియర్ ఏజెంట్లు, ఎల్ఐసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విధ్వంసంపై మరికల్ మండలంలో టిఆర్ఎస్ ధర్నా:

**- నీటిపారుదల, యూరియా కొరత సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ :**

**నారాయణపేట, సెప్టెంబర్, 03, (అక్షర కలం)**

మరికల్, : వ్యవసాయ శాఖలో కొనసాగుతున్న సమస్యలపై స్పందన కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరికల్ మండలంలో భారీ ధర్నా నిర్వహించారు. రైతుల ప్రధాన సమస్యలైన నీటిపారుదల, వ్యవసాయ విద్యుత్ సరఫరా లోపం, యూరియా దిగుబడికి తగినంత సరఫరా లేకపోవడం, రైతు బీమా కేసుల ఆలస్యం వంటి అంశాలను వెంటనే పరిష్కరించాలని పార్టీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ధర్నాలో మండల అధ్యక్షుడు లంబాడి తిరుపతయ్య, మాజీ మండల ప్రజా ప్రతినిధి శ్రీకళా రాజవర్ధన్ రెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ సురేఖ హన్మి రెడ్డి, మండల వైస్ మునిసిపల్ పంచాయతీ మండల నాయకుడు రవికుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి స్పష్టంగా పాల్గొన్నారు. ప్రాంతీయ నేతలు, సర్పంచులు, మాజీ



ఎంపిటిసి సుజాత శ్రీనివాసులు, టౌన్ ప్రెసిడెంట్ సురిటి చంద్రశేఖర్ మరియు మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు మరియు బీఆర్ఎస్ కార్యకర్తలు ధర్నాకు హాజరయ్యారు. నేతలు ప్రభుత్వాన్ని చేపట్టిన చర్యలపై ప్రశ్నిస్తూ, రైతులకు న్యాయం జరిగేదాకా పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. "రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది" అనే నినాదంతో కార్యక్రమం సాగింది. ధర్నాలో పాల్గొన్న వారు సమస్యల గురించి వివరాలతో పత్రాలు స్థానిక అధికారులకు సమర్పించి, తక్షణ పరిష్కారం కోరారు. పార్టీ నేతలు తదుపరి చర్యల గురించి సమీప రోజుల్లో సమాచార కార్యక్రమం నిర్వహిస్తామని, అవసరమైతే భారీ ర్యాలీలు, నిరంతర ఆందోళన పథకాలు చేపడతామని తెలిపారు. స్థానిక అధికారుల స్పందన కోసం జిల్లా కార్యాలయాన్ని సంప్రదించమని వినియోగదారులకు సూచించారు.

# అత్యాచారానికి గురైన బాధితురాలికి న్యాయం చేయాలి

**- దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక**

**నారాయణపేట, సెప్టెంబర్,03, (అక్షర కలం)**

మక్తల్ పట్టణానికి చెందిన ఒక మహిళపై ఈ నెల 26న జరిగిన అత్యాచారం మరియు ఆమెకు మర్మభాగంలో కత్తితో గాయపరిచిన ఘోర ఘటనపై దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కలెక్టర్‌ను కలిసి న్యాయం కోరింది. సంఘం తెలిపినట్టు, ఇప్పటివరకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినా పోలీసులు




కేసులో 70(1) బిఎన్ఎస్ సెక్షన్లు మాత్రమే నమోదు చేయడం జరిగింది; హత్యాయత్నం కేసులు నమోదు చేయలేదని అవగాహన జరిగింది. బాధితురాలు ఆసుపత్రి నుంచి ఎగిరి రావడంతో నివాస ఆవిష్కరణలేమి కారణంగా తిరిగి నివాసం లేకుండా రోడ్డుపై జీవించాల్సిన పరిస్థితి ఉందని సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. సంఘం కలెక్టర్‌కు మెమోరాండం అందజేసి నిష్పక్షపాతని విచారణ చేపట్టి హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని, బాధితురాలకు ఇల్లు మంజూరు చేసి ఆర్థిక పింఛన్ ఇవ్వాలని, మరియు ఆమె కుమారుడిని ఉపయుక్త పాఠశాలలో చేర్పించి ప్రత్యేక సహాయం ఇవ్వాలని కోరింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించి డీఈఓ ద్వారా పిల్లవారిని సరైన పాఠశాలలో చేర్పించే చర్యలు తీసుకుంటామని, బాధితురాలకు ఇందిరమ్మ ఇళ్లలో స్థిర నివాసం కల్పించే ప్రయత్నం చేస్తామని హామీ చేశారు. సంఘ సంఘ నాయకులు డి. చంద్రశేఖర్, కే. పృథ్వీరాజు, పాల్గొన్నారు.

# కృష్ణుడి వేషాల్లో చిన్నారుల సందడి

**మహమ్మదాబాద్. సెప్టెంబర్ 3 అక్షర కలం :**

దేశాయిపల్లి ఎక్స్‌రోడ్‌లోని శ్రీ అక్షర గ్రామర్ స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ముందస్తుగా గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకల్లో చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో మెరిసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థుల కృష్ణుడి వేషధారణలు, సంప్రదాయ దుస్తులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. శ్రీకృష్ణుడి జీవిత విశేషాలు, ఆయన బోధనలు, ధర్మం, సత్యం, ప్రేమ, కర్తవ్యనిర్వహణ వంటి గొప్ప విలువలను తెలియజేసే కార్యక్రమాలను విద్యార్థులు ఉత్సాహంగా ప్రదర్శించారు.

మంచి విలువలు నేర్చుకోవాలి ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. ప్రహ్లాద్‌రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి జీవితం ప్రతి ఒక్కరికీ ధర్మం, సత్యం, ప్రేమ, కర్తవ్యనిర్వహణ వంటి గొప్ప విలువలను బోధిస్తుందన్నారు. విద్యార్థులు



శ్రీకృష్ణుడి బోధనలను ఆదర్శంగా తీసుకుని మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. చిన్నారులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేయడం పాఠశాలలతో పాటు తల్లిదండ్రుల బాధ్యత కూడా అన్నారు. పండుగలు కేవలం ఆనందాన్ని పంచడమే కాకుండా.. విద్యార్థుల్లో నైతిక విలువలు, సంప్రదాయాల పట్ల అవగాహన పెంచుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, కృష్ణయ్య, సువర్ణ, అస్మిత, షాజిదా బేగం, కృష్ణమ్మ, కవిత, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. చిన్నారుల కృష్ణ జన్మాష్టమి వేడుకలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.

# కాంగ్రెస్ 'బాకీ కార్డు'లతో వీణవంకలో బీఆర్ఎస్ పోరుబాట

## రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**వీణవంక, సెప్టెంబర్ 3 ( అక్షర కలం ):**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు హుజూరాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండల కేంద్రంలో గురువారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు భారీగా పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ బాకీ కార్డును ప్రజలకు పంపిణీ చేస్తూ అమలు కాని హామీలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు దేవాలయాల్లో దేవుడి సాక్షిగా ప్రమాణాలు చేసి ప్రజలకు గ్యారెంటీ కార్డులు అందజేశారని, అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని హామీలను అమలు చేస్తామని చెప్పి నేడు వెయ్యి రోజులు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. 100 రోజుల్లో అమలు అంటూ ప్రజలను నమ్మించి ఇప్పుడు మాట తప్పారని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్న ఆయన, యూరియా కొరత, రైతు సంక్షేమ పథకాల నిర్లక్ష్యం, సాగునీటి విషయంలో ప్రభుత్వ వైఫల్యం రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచాయని అన్నారు. రైతు భరోసా, 2 లక్షల రుణమాఫీ, వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ వంటి హామీలు అమలు కాక రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. అలాగే మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డులు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వంటి కీలక హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శ్రీనివాస్, వాల బాలకిషన్ రావు, ముసిపట్ల తిరుపతి రెడ్డి, మాడ సదావ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, కామిడి శ్రీనివాస్ రెడ్డి, సిద్ధిపల్లి మహిపాల్ రెడ్డి, నీల కుమారస్వామి, దాసరపు రాధాకృష్ణ, కాసర్ల సుధాకర్, జక్కు నారాయణ, ముత్యాల శంకర్, నాగిడి సంజీవ రెడ్డి, కాంతారెడ్డి మధుసూదన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, అడిగిప్పుల సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# కేసీఆర్ తోనే రైతు రాజ్యం

### .....బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి

**రాయికల్ ఆగస్టు 3(అక్షర కలం):**

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలు, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాయికల్ మండలంలో వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ జెండాలు, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫ్లకార్డుల తో పట్టణంలోని గాంధీ విగ్రహం నుండి మార్కెట్ వరకు గురువారం బారీ ర్యాలీ నిర్వచించారు. రైతు సదస్సుకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ. కేసీఆర్ ఉద్యమ నేతగా రాష్ట్రాన్ని సాధించి, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉంటేనే రైతు రాజ్యం సాకారమవుతుందని అన్నారు. ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగించి, కాంగ్రెస్ అధికారంలో వచ్చిందనీ, తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డిని నమ్మరని, రాహుల్ గాంధీ తో వరంగల్ లో రైతు డిక్లరేషన్ చేయించారన్నారు.

వెయ్యి రోజుల పాలనలో చేసిన వాగ్దానాలు అమలు చేయకపోవడం పై కేసీఆర్, కేటీఆర్ సూచనల మేరకు ప్రజలను చైతన్య పరిచేందుకు నిరసన చేపడుతున్నామన్నారు.

నాల్గు దశాబ్దాల రాజకీయాల అనుభవంలో

టిడిపి పాలన లో రైతు ల దోపిడీ పై యుద్ధం చేయాల్సి వచ్చింది. ఇటువంటి పాలన చూడలేదన్నారు. కెసిఆర్ ఉద్యమ నేతగా పదవులు చేసి, ప్రజా క్షేత్రాన్ని ఎంచుకొని, రాష్ట్రాన్ని సాధించారు. ఉమ్మడి రాష్ట్రంలో 9 గంటల కరెంట్ ఇవ్వగా, కేసీఆర్ పాలనలో 24 గంటలు ఉచిత విద్యుత్ పంపిణీ చేశారు. రేవంత్ రెడ్డి కి చిత్తశుద్ధి లేకపోవడంతో 24 గంటలు విద్యుత్ ఇవ్వడం లేదన్నారు.

కెసిఆర్ దూర దృష్టితో నిర్మించిన కాళేశ్వరం కరువులో ప్రాజెక్టు గొప్పతనం తెలుస్తుందన్నారు. పదేళ్ల కాలంలో ఎస్ ఆర్ ఎస్ పి లో కాలువ నీళ్లు రాని దినం ఏనాడు చూడలేదనీ, కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం లక్షల కోట్ల లో పలుగు వచ్చిన పియర్స్ 200 కోట్లు మాత్రమే అన్నారు. రైతు బంధు.. రైతు బీమా నీరుగార్చారనీ, రసాయనిక ఎరువులు తాగేది కాదు.. తినేది కాదు.. ఎరువుల పంపిణీ పై ఎందుకీ ఆంక్షలు.అని నిలదీశారు. కాలువల నీళ్ళు రావు. .. 24 గంటలు కరెంట్ ఇవ్వరు...ఎరువులు పంపిణీ పై ఆంక్షలు.. రేవంత్ రెడ్డికి





పాపం చుట్టుకుంటుందని అన్నారు. ధాన్యం సేకరణలో ప్రతి 40 కిలోల సంచికి 3 నుండి 5 కిలోలు కోత పెట్టారు. ధర్మకాంట, ట్రాక్ షీట్ తూకం లో వ్యత్యాసాలు ఎందుకని అన్నారు. కోత రుజువు చేస్తేమంత్రి అడ్లూరి రాజీనామా చేస్తా అన్నారు. రాజీనామా చేయాల్సిన పని లేదనీ, విజిలెన్స్ విచారణ చేపట్టి, ధర్మ కాంట వ్యత్యాసం రైతులకు చెల్లించాలన్నారు రైతు రాజ్యం రావాలంటే గ్రామీణ ప్రాంతం కుల మతాలకు అతీతంగా అండగా నిలిచి కేసీఆర్ ను అధికారంలోకి తీసుకురావాలి. జగిత్యాల ఎమ్మెల్యే అభివృద్ధి కోసం అంటూ రేవంత్రెడ్డి సంకన చేరాడనీ, కాంట్రాక్ట్, బిల్లుల కోసం పోయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు కొబ్బరికాయలు కొట్టడం బీ ఆర్ ఎస్ మంజూరు చేసిన పనులు మినహా చేసింది ఏమీ లేదు.. బీడీ బార్మికులకు, వృద్ధాప్య పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. మార్పు రావాలంటే అందరూ ఏకం కావాలి..అని పిలుపునిచ్చారు. కన్నెపల్లి పంప్ నుండి నీటిని ఎత్తి పోయాలి.. 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి.. మల్లాపూర్ చక్కర ఫ్యాక్టరీ అవశ్యకత తెర పైకి వచ్చిందనీ, చక్కర ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రేవంత్రెడ్డి పాలనలో రైతులకు జరిగిన అన్యాయాల పై విస్తృతంగా చర్చ జరగాలని నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా కేసీఆర్ పెట్టుబడి కింద రైతు బంధు ఇచ్చారు. రైతు బంధు రైతులందరికీ ఒకే రోజు అందరికి అందజేశారు. ఊహించని అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. రైతు బంధు కింద 15 వేలు, రైతు కూలీలకు ఇస్తామని చెప్పిన మాటలు ఎటుపాయే.. వెయ్యి రోజులు అయితున్న. అమలు లేదు అన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజల కోసం..ఆస్తులు సృష్టించేందుకు 3.90 లక్షల కోట్ల అప్పు చేసిన మాట వాస్తవం కేసీఆర్ ప్రాజెక్టులు నిర్మించారు.. అన్ని రంగాలను అభివృద్ధి చేశారు. కేసీఆర్ అందరికీ రుణ మాఫీ చేశారు.. రేవంత్ రెడ్డి రెండు లక్షలకు పైగా ఉన్న అప్పు ఉన్నవారు అప్పు చెల్లించిన వారికి రుణ మాఫీ కాలేదు.. 42 లక్షల మందికి రుణ మాఫీ చేయాల్సి ఉండగా, 21 లక్షల మందికి రుణ మాఫీ చేశారు. దిక్కు మాలిన పరిపాలనలో రైతు బీమా రెన్యువల్ చేయలేదన్నారు. రేవంత్ రెడ్డి కి ఫోర్త్ సిటీ కి లక్ష్ కోట్లు ఉంటాయి.. ముసి ప్రక్షాళనకు 1.50 లక్షల కోట్లు ఉంటాయి కానీ ప్రజలకు పెన్షన్ ఇవ్వడం లేదు.

కేసీఆర్ ఉన్నప్పుడు పుష్కలంగా యూరియా లభించింది.. ఇప్పుడు యాప్ పేరిట యూరియా గోస పోసుకున్నారు. యాప్ దేశం అంత ఉండాలి. రైతులు పండించిన. పంటను కొనుగోలు చేయలేక, వ్యవసాయ రంగాన్ని చిన్నాభిన్నం చేస్తునారు. 12000 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించడం లేదన్నారు. అనాడు గురుకులాల్లో సీటు కోసం పోటీ ఉండేది..నేడు పిల్లలను గురుకులాల్లో చేర్పించేందుకు వెనకడుతున్నారనీ, మూడేళ్లలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యవస్థంగా మారిందన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకముగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి పాలనకు చరమగీతం పాడాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.

# హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 03:**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ- 2026లో నోటీసుల జారీ అనంతరం సంబంధిత ఓటర్ల నుండి స్వీకరిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, ప్రత్యేక ఉపపాలనాధికారి చంద్రకళ, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, డిఎఓ రమేష్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ--2026లో హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఈ క్రమంలో మార్కింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల విచారణ వేగవంతం చేయాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. జాబితాలో గల ఓటర్లు తమ వివరాలను సమర్పించేలా రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా చర్యలు తీసుకోవాలని, ఎస్ఐఆర్ --2026 ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 03:

ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి చంద్రయ్య తెలిపారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, గ్రామపంచాయతీ పరిధిలో వచ్చే సంవత్సరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామ అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, ప్రజలకు ఉపయోగకరంగా ఉండే పనులను ప్రణాళికలో చేర్చాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై గ్రామస్థుల అభిప్రాయాలను స్వీకరించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో బ్లూ డాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ పద్మజతో కలిసి విద్యార్థులకు 30 సైకిళ్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన విద్యా వాతావరణం, నాణ్యమైన బోధన అందుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని తెలిపారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పడే విధంగా బ్లూ డాన్ స్వచ్ఛంద సంస్థ సైకిళ్లను అందించి సామాజిక బాధ్యతతో వ్యవహరించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, మందమర్రి మున్సిపల్ కమిషనర్ టి రాజలింగు, మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




అక్షర కలం
తెలుగు దినపత్రిక
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్న సిరిసిల్ల

# కాంగ్రెస్ దాడికి నిరసనగా సీఎం దిష్టిబొమ్మ దహనం



**జమ్మికుంట,సెప్టెంబర్03 ( అక్షర కలం ):**

నల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేసి దళిత నాయకుడు సంతు రామదాసు చిత్రపటంపై రంగు చల్లడాన్ని నిరసిస్తూ బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో గురువారం జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల బీజేపీ అధ్యక్షుడు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆకుల రాజేందర్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.

# ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యం..!




**రాయికల్ సెప్టెంబర్ 3(అక్షర కలం):**

ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యం అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు.గురువారం రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామ మున్నూరు కాపు సంఘ భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఉచిత కంటి వైద్య శిబిరంలో 122 మందికి కంటి పరీక్షలు చేయగా 43మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ సుమారు 3579 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రోగ్రాం చైర్మన్ లయన్ తంగేళ్ల రమేష్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఉచిత వైద్య సేవలు అందించేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,చార్టర్డ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు,టెక్నీషియన్ ప్రభాకర్,క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కుర్మ సుదర్శన్ రెడ్డి,కట్ల నర్సయ్య,సత్యనారాయణ, పారిపెల్లి శివప్రసాద్,సింగిల్ విండో చైర్మన్ రాజలింగం,గ్రామీణ వైద్యులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు హైదరాబాద్ విజ్ఞాన విహారయాత్ర



**కరీంనగర్, సెప్టెంబర్03 ( అక్షర కలం ):**

కరీంనగర్ జిల్లాలో 16 భవిత కేంద్రాలలో విద్యను అభ్యసిస్తున్న దివ్యంగా పిల్లలను ఈరోజు ( 03-08-2026) గురువారం హైదరాబాదుకు క్షేత్ర పర్యటన చేయించడం జరిగింది.మూడు ప్రత్యేక బస్సులలో, భవిత కేంద్రాల నుండి బయలుదేరి, హైదరాబాదులోని బిర్లా ప్లానిటోరియం బిర్లా సైన్స్ మ్యూజియం ఎన్టీఆర్ గార్డెన్స్ అంబేద్కర్ విగ్రహం తదితర ప్రాంతాలు సందర్శించడం జరిగింది. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలతో విద్యాశాఖ అధికారులతో పాటు వైద్యశాఖ, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది విద్యార్థులతో పాల్గొనడం జరిగింది.ఈ యాత్రను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్యజైని జండా ఊపి ప్రారంభించారు. ఈ విజ్ఞాన యాత్రలో,( 16 )మండలాల భవిత విద్యార్థులు విలీన విద్యా రిసోర్సు పర్సనల్ ప్రత్యేక ఉపాధ్యాయులు, భవిత కేంద్ర ఆయాలు పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ - మంచిర్యాల

# విద్యా సంస్థలలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 03:**

విద్యాభివృద్ధిలో భాగంగా విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నాణ్యమైన విద్యా బోధన చేయాలని తెలిపారు. పాఠశాలలో విద్యారుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, ఓటర్లు సమర్పించిన వివరాల పరిశీలన అంశాలను పరిశీలించారు. మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి వారు సమర్పించిన ధృవపత్రాలను పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగా చర్యలు తీసుకొని, ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్



మనోజ్, మండల తహశీల్దార్ బికర్ణదాస్ లతో కలిసి తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూముల రీ సర్వే, సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. రీ-సర్వే ప్రక్రియలో నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని, ఫీల్డ్ రిజిస్టర్, విలేజ్ రిజిస్టర్‌లలో వివరాలు నమోదు చేస్తూ, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రీ-సర్వే పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నెన్నెల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహశీల్దార్ శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి భూముల రీ సర్వే, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, విచారణ కార్యక్రమాల నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అదనపు గదుల పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయని, త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. భోజనశాల, వంటశాల లను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని సూచించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామ శివారులో గల భూములలో రైతులు వరి సాగు చేస్తున్న విషయాన్ని గమనించి వారితో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని, అధిక సాగునీటి అవసరం ఉన్న వరి సాగుతో నష్టపోయే ప్రమాదం ఉందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 03:**

జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. గురువారం జిల్లాలోని తాండూర్, నస్పూర్ తహశీల్దార్ కార్యాలయాలను సందర్శించి వివిధ రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. తాండూర్ తహశీల్దార్ కార్యాలయంలో రాబోయే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన పురోగతి పనులు, రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించి సంబంధిత అధికారులు చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, పనులను నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం నస్పూర్ తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్ఐఆర్ పనుల పురోగతి, 22-ఎ భూములకు సంబంధించిన పనులను సమీక్షించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని, 22-ఎకు సంబంధించిన అంశాలను పరిశీలించి పెండింగ్ పనులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మంచిర్యాల రాజస్వ మండల అధికారి నూతన కార్యాలయ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించి కార్యాలయ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా క్వార్టర్ల కౌన్సెలింగ్

**మందమర్రి, సెప్టెంబర్ 03 అక్షర కలం:**

ఏరియాలోని ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు సింగరేణి ఎన్సీడబ్ల్యుఏ ఉద్యోగులకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించినట్లు సింగరేణి ఏరియా సీనియర్ పర్సనల్ అధికారి కార్తీక్ తెలిపారు. గురువారం పట్టణంలోని సిఈఆర్ క్లబ్లో క్వార్టర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా సీనియర్ పర్సనల్ అధికారి కార్తీక్ మాట్లాడుతూ, ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు 105 క్వార్టర్ లను ప్రకటించగా, వీటికి 88 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి, నిబంధన మేరకు సీనియార్టీ ప్రకారం 24 మంది అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సివిల్ మేనేజ్మెంట్ ట్రైనీ ఆర్ వీణ, ఏరియా పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ ఎం రాయలింగు, ఏరియా పర్సనల్ విభాగం సిబ్బంది, ఎస్ అండ్ పిసి సిబ్బంది పాల్గొన్నారు.



## ఏడుపాయలలో ఘనంగా శ్రీ వనదుర్గ భవాని ట్రేడర్స్ ప్రారంభం.....

**- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరు.....**

**- నాణ్యమైన గ్రానైట్, ప్లంబింగ్, పెయింటింగ్ సామాగ్రి.....**

**- నిర్వాహకులు కొల్చారం మండల మాజీ జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్....**

**కొల్చారం,సెప్టెంబర్ 03(అక్షర కలం)**

మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి పరిధిలో ఏడుపాయల టీ జంక్షన్ సమీపంలో శ్రీ వనదుర్గ భవాని ట్రేడర్స్ నూతన షాప్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై నూతన షాప్‌ను ప్రారంభించారు. కొల్చారం మండల మాజీ జెడ్పీటీసీ ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ వనదుర్గ భవాని ట్రేడర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులకు నిర్వాహకులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.శ్రీ వనదుర్గ భవాని ట్రేడర్స్‌లో నాణ్యమైన గ్రానైట్, ప్లంబింగ్, పెయింటింగ్ సామాగ్రి అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ తెలిపారు. నిర్మాణ రంగానికి అవసరమైన వివిధ రకాల సామాగ్రిని ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వినియోగదారులకు సౌకర్యం కల్పించడమే తమ లక్ష్యమనిపేర్కొన్నారు.స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన ఉత్పత్తులను అందుబాటులో ఉంచడంతో పాటు మెరుగైన సేవలు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఏడుపాయల టీ జంక్షన్ సమీపంలో షాప్ ఏర్పాటు చేయడం వల్ల ఏడుపాయలు, కొల్చారం మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నిర్మాణ సామాగ్రి కొనుగోలు మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, కొల్చారం మండలం మాజీ ఎంపీపీ అధ్యక్షురాలు మంజుల కాశీనాథ్, పైతర సర్పంచ్, కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రవితేజ రెడ్డి, కొల్చారం మండల యువత విభాగం అధ్యక్షులు తుంకులపల్లి సంతోష్ రావు, సీనియర్ నాయకులు ఎస్ నరేందర్ రెడ్డి, ఆర్ భాగారెడ్డి, అప్పాజీపల్లి ధనరాజ్, కొమ్ముల యాద గౌడ్, రాంపూర్ సర్పంచ్ నెల్లి రాజు, తుక్కాపూర్ ఉపసర్పంచ్ ఆరె రవీందర్, చిన్న ఘనపూర్ సొసైటీ వైస్ చైర్మన్ పి రాజు గౌడ్, యువ నాయకులు కొమ్ముల సురేష్ గౌడ్, బైకరి శ్రీకాంత్, వివిధ గ్రామాల సర్పంచులు, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## గ్రామ సభల్లో సమస్యల పరిష్కారానికి అధికారుల హామీ...

**- కొల్చారం మండలంలోని పలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహణ....**

**- భూ సమస్యలు, ఓటరు జాబితాలు, గ్రామపంచాయతీ సమస్యలపై ప్రజల నుంచి వివరాలు సేకరణ....**

**- నాయిని జలాల్పూర్ గ్రామంలో ఊర చెరువు కబ్జాపై ఆర్డీవో, తహసిల్దార్ ల కు గ్రామ ప్రజల ఫిర్యాదు....**

**- తక్షణమే చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చిన ఆర్డిఓ రామకృష్ణ, తహసిల్దార్ శ్రీనివాస చారి.....**

**కొల్చారం, సెప్టెంబర్ 03(అక్షర కలం)**

మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ఆదేశాల మేరకు కొల్చారం మండలంలో ని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభలను గ్రామ ప్రజల మధ్య నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి, కొంగోడు ,నాయిని జలాల్పూర్, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. నర్సాపూర్ ఆర్డిఓ రామకృష్ణ, కొల్చారం మండల తహసిల్దార్ శ్రీనివాస చారి అధ్యక్షతన ఆయా



గ్రామాల్లో గ్రామ ప్రజలతో సమావేశమై స్థానిక సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

- ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న అధికారులు...

ఆర్డీవో రామకృష్ణ మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు ఏవైనా భూ సమస్యలు, గ్రామ పంచాయతీకి సంబంధించిన ఓటరు జాబితాలో పేర్లకు సంబంధించిన సమస్యలు ఉన్నట్లయితే గ్రామ సభల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా అధికారులకు తెలియజేస్తే వాటిని పరిశీలించి నిబంధనల ప్రకారము పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ కార్యక్రమాలు, గ్రామస్థాయిలో అమలు చేస్తున్న పథకాలు, ఓటరు జాబితా తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలపై కూడా అధికారులు చర్చించారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులు సూచించారు.

- ఊర చెరువు కబ్జాపై ఫిర్యాదు....

నాయిని జలాల్ ఎ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలు ఊర చెరువుకు సంబంధించిన సమస్యను గ్రామ ప్రజలు అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. చెరువు భూమిని కబ్జా చేసి వరి నాట్లు వేస్తున్నారని గ్రామస్తులు ఆర్డీవో రామకృష్ణ, తాసిల్దార్ శ్రీనివాస్ చారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాలు పరిశీలించి నిబంధనల ప్రకారం తక్షణమే సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను గ్రామసభలో నేరుగా అధికారులకు వివరించడంతో వాటిపై అధికారులు స్పందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామసభలు కేవలం సమావేశాలకి పరిమితం కాకుండా ప్రజల సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చూపే వేదికగా ఉపయోగపడాలని అధికారులు పేర్కొన్నారు. ప్రతి గ్రామములో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవ్ సింగ్, ఉప సర్పంచ్ వెంకట నర్సింలు, డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్, ఆర్ ఐ సుమలత, జిపిఓ పద్మ, పంచాయతీ కార్యదర్శి మౌనిక, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్ నవనీత, గ్రామ పెద్దలు రాయన్న, మల్లేశం, సభ్యులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**మందమర్రి, సెప్టెంబర్ 03 అక్షర కలం:**

పట్టణంలోని హైదరాబాద్ కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత ఘనంగా,



భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధాదేవి, గోపికల వేషధారణలో ముస్తాబై, అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారి కృష్ణులు వెన్న ముద్దలతో, పిల్లనగ్రోవితో చేసిన అభినయం చూపరులను మంత్రముగ్ధులను చేసింది. పాఠశాల ప్రాంగణంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత సారాంశం ప్రతి విద్యార్థి జీవితానికి మార్గదర్శకమని, చిన్నతనం నుండే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ధర్మాన్ని, సత్యాన్ని కాపాడటానికి శ్రీకృష్ణుడు చేసిన బోధనలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం రాం వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దూరదర్శన్ యాదగిరి ఛానల్ ఆట పాట సీజన్ 4 కు ఆడిషన్స్ అలరించిన ఆట పాట పల్లె జానపదాలు

**మందమర్రి, సెప్టెంబర్ 03 అక్షర కలం:**

దూరదర్శన్ (డిడి) యాదగిరి టీవీ ఛానల్ ఆధ్వర్యంలో ఆట పాట సీజన్ 4 పల్లె జానపదాల ఆడిషన్స్ గురువారం మండలంలోని శాంకరి గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ అడిషన్ లో జిల్లాకు చెందిన గాయని, గాయకులు దాదాపు 30మంది పాల్గొన్నారు. పల్లె మట్టి వాసనల నుంచి పుట్టిన జానపదాలను వెలికి తీసి ఎందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కళాకారులను ప్రోత్సహించేందుకు డిడి యాదగిరి ఛానల్ ద్వారా ఆటపాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సీజన్ 4 ఆడిషన్స్ ను జిల్లా



కళాకారుల కోసం ఆడిషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కళాకారుడు పల్లె జానపదాలు వారి వారి శైలిలో ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అసలు సిసలైన జానపదాలను పల్లె నుండి సేకరించి పాడిన పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. పల్లె పదాలను ప్రపంచానికి పరిచయం చేయాలని సంకల్పంతో కళాకారులు ఉన్న ప్రాంతంలోనే ఆడిషన్స్ నిర్వహిస్తున్నట్లు సెలెక్ట్ కమిటీ సభ్యులు ఉప్పులేటి నరేష్, గద్దం రమేష్ లు తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా సీనియర్ కళాకారిణి బండ శాంకరి వ్యవహరించగా, యాంకర్ గా నాగలక్ష్మి ఆద్యంతం ఆసక్తికరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాకారులు పాడిన పాటలకు సంగీత సహకారాన్ని డోలక్ హరీష్, డప్పును స్వామి లు అందించగా, డిడి యాదగిరి ఛానల్ అధికారులు, కెమెరా యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం.. టిఆర్ వికెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 03:**

కార్మికులకు నిరంతరం అండగా ఉంటూ వారి హక్కుల కోసం పోరాటం చేస్తున్న సంఘం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (టిఆర్ వికెఎస్) అని రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో ప్రాంతీయ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్నామని ప్రభుత్వం యాజమాన్యంతోను చర్చలు జరుపుతూ కార్మికులకు రావాల్సిన హక్కులను సంక్షేమ ఫలాలను పదోన్నతులను సాధించేందుకు టిఆర్ వికెఎస్ కృషి చేస్తున్నదని తెలిపారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి సమస్యను తమ సమస్యల భావించి అవసరమైన సందర్భంలో చర్చల ద్వారా లేదా పోరాటం ద్వారా ముందుకు సాగుతున్నామన్నారు. మంచిర్యాల ప్రాంతంలో కార్మికులు సంఘటితంగా ఉండి సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 327 యూనియన్ నుంచి దాదాపు 20 మంది టిఆర్ వికెఎస్ లో చేరగా వారిని సంఘంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం వ్యవస్థాపకుడు, గౌరవ అధ్యక్షుడు కోదూరు ప్రకాష్ గౌడ్, రాష్ట్ర అదనపు కార్యదర్శి పూదరి గోపాల్ రావు, టిజి ఎన్పిడిసిఎల్ కంపెనీ అధ్యక్షుడు ఎండి అజీజ్, కంపెనీ కార్యదర్శి బండారి ప్రభాకర్, మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కొంక శ్రీనివాస్, కంపెనీ వైస్ ప్రెసిడెంట్ అశోక్ రావు, కంపెనీ అసిస్టెంట్ సెక్రటరీ చంద్రగిరి లక్ష్మణ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కే శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ముస్కే నరసయ్య, మంచిర్యాల జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు సి.హెచ్ విజయానంద్, జిల్లా కోశాధికారి సుధాకర్, మంచిర్యాల డివిజన్ అధ్యక్షులు దామోదర్ రాజ్, జిల్లా సెక్రెటరీ వినోద్, మంచిర్యాల డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్, కోశాధికారి కృష్ణ, బెల్లంపల్లి డివిజన్ అధ్యక్షుడు తిరుపతి, కార్యదర్శి తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, కోశాధికారి అనిల్ ఇతర జిల్లాల నాయకులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955